ఈరోజు
# తెలంగాణ
ప్రజల ఆయుధం..

**విలేకరులు కావలెను**

ఈరోజు తెలంగాణ పేపర్లో. పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 134 మంగళవారం 03-6-2025

# ఆడబిడ్డలకే ఇందిరమ్మ ఇళ్లు

హైదరాబాద్ : కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనేది తమ ఆలోచన అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం ప్రజలనుద్దేశించి సిఎం మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో మహిళలకు పెద్దపీట వేశామని చెప్పారు. మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించామని.. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించామని తెలిపారు. రాష్ట్రంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల స్కీమ్ ఆడబిడ్డలకే కేటాయిస్తున్నామని చెప్పారు. ఇక, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని.. శాస్త్రీయంగా కులగణన నిర్వహించి బీసీల లెక్క 50.36 శాతంగా తేల్చామని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



- సిఎం రేవంత్ రెడ్డి
- ప్రపంచ భాగస్వామ్యాలతో రాష్ట్ర పురోభివృద్ధి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- ఎకోటౌన్ ప్రాజెక్టుకోసం కిటాక్యూషు నగరంతో ఒప్పందం

2



## ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్, పరాగ్వే సమష్టి పోరాటం : మోడీ

న్యూఢిల్లీ : ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్, పరాగ్వే సమష్టి పోరాటం సాగిస్తాయని, అలాగే సైబర్‌క్రైమ్, డ్రగ్ ట్రాఫికింగ్ వంటి సవాళ్లను ఎదుర్కోడానికి కూడా సమష్టిగా పోరాటం సాగించే అవకాశం ఉందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగోపెనా పలాసియోస్‌తో ప్రతినిధుల స్థాయిలో చర్చలు జరిగిన సందర్భంగా మోడీ ఈ విధంగా వ్యాఖ్యానించారు.
భారత్‌పరాగ్వే దేశాల మధ్య సంపూర్ణ సహకారం విస్తరించే ప్రయత్నంలో భాగంగా భారత్‌కు మూడు రోజుల పర్యటన కోసం పరాగ్వే అధ్యక్షుడు సోమవారం వచ్చారు.లాటిన్ అమెరికా రీజియన్‌లో భారత్‌కు పరాగ్వే ముఖ్యమైన వాణిజ్య భాగస్వామి. ఆటోమొబైల్, ఫార్మాక్యూటికల్స్, రంగాల్లో అనేక భారతీయ కంపెనీలు పరాగ్వేలో ఉన్నాయి. డిజిటల్ టెక్నాలజీ, కీలకమైన ఖనిజాలు, ఇంధనం, వ్యవసాయం, ఆరోగ్యభద్రత, రైల్వేలు, అంతరిక్ష పరిశోధన, ఆర్థిక రంగాల్లో కూడా సహకారంతో కొత్త అవకాశాలు తాము చూస్తామని మోడీ ఆశాభావం వెలిబుచ్చారు. సౌత్ అమెరికన్ వాణిజ్య కూటమి ( అర్జెంటీనా, బ్రెజిల్, పరాగ్వే, ఉరుగ్వే దేశాలు )కి ప్రాధాన్యమైన వాణిజ్యం నెరవేరుస్తుందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. పహల్గా ఉగ్రవాద దాడి నేపథ్యంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా రెండు దేశాలు సమష్టిగా పోరాటం సాగించాలని నిర్ణయించుకున్నారు. గ్లోబల్ సౌత్‌లో భారత్, పరాగ్వే సమగ్రమైన భాగాలుగా మోడీ అభివర్ణించారు. ఈ రెండు దేశాల ఆశలు, అభిప్రాయాలు, సవాళ్లు ఒకటేనని, అందువల్ల ఈ సవాళ్లను ఎదుర్కో వడంలో ఒకరి అనుభవాలు మరొకరు తెలుసుకుంటున్నామన్నారు. కరోనా మహమ్మారి సమయంలో భారత్ తన వ్యాక్సిన్లను పరాగ్వేకు అందజేసిందని చెప్పారు.

## పాలనలో లోపాలను కవులు ఎత్తిచూపాలి

- యువ కవుల రచనలతో తెలంగాణ సాహిత్యం
- వందల ఏళ్లు నిలిచి ఉంటుంది
- యువ కెరటాలు

కవి సమ్మేళనంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత

2




## ఒట్టేసి చెబుతున్నా తెలంగాణ అభివృద్ధి నా బాధ్యత: కిషన్ రెడ్డి



హైదరాబాద్: రాష్ట్రా న్ని తిరిగి అభివృద్ధి వైపు నడిపించడం భారతీయ జనతాపార్టీకే సాధ్యమని ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నీతి, నిజాయితీతో అభివృద్ధి సాధిస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శా ఖా మంత్రి జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశా రు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా, అభివృద్ధి చేస్తామని ఒట్టేసి చెబుతూ తెలంగాణ రా ష్ట్రాన్ని నీతి, నిజాయితీతో, అంకితభావంతో అభివృద్ధి చేస్తామని, ఇది బి జెపి మాట అని హామీ ఇచ్చారు. కేసీఆర్ కుటుంబపాలన,బీఆర్ఎస్, కాం గ్రెస్‌ల దోపిడీ పాలనకు తెరదించాల ని, రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరాల ని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర అవతరణ

మిగతా 2లో

## రాజకీయ వ్యాఖ్యలతో దేశ సమగ్రతకు ముప్పు

కాంగ్రెస్ నేత సల్మాన్ ఖుర్షీద్ ఆందోళన



2లో



2లో

## మాకు తెలంగాణే ఫస్ట్

- అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా అదే మా ప్రాధాన్యం పదేళ్లలో రాష్ట్రాన్ని మోస్ట్ సక్సెస్‌ఫుల్ స్టార్టప్ స్టేట్‌గా తీర్చిదిద్దాం
- స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఇంతటి ఘనత సాధించిన ఏకైక - రాష్ట్రం తెలంగాణే మళ్లీ మూడేళ్లలో తిరిగి అధికారంలోకి వస్తాం కెసిఆరే సిఎం డల్లాస్‌లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

## బిఆర్ఎస్ ఒంటరిగానే అధికారంలోకి వస్తుంది: హరీష్ రావు



2లో



2లో

## ఈశాన్య రాష్ట్రాల్లో వరదల బీభత్సం 34 మంది మృతి

# ఆడబిడ్డలకే ఇందిరమ్మ ఇళ్లు

రాష్ట్ర భవిష్యత్ కోసం కొత్త ప్రపంచ భాగస్వామ్యాలను ఏర్పరచుకోవడం ద్వారా రాష్ట్ర పురోగతిని ముందుకు తీసుకువెళుతున్నామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ, కిటాక్యూషుల మధ్య పరస్పర సహకార ఒప్పందంతో కొత్త ఆవిష్కరణలకు, సహకారానికి పునాది అవుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఏప్రిల్‌లో సిఎం రేవంత్ రెడ్డి కిటాక్యూషులో పర్యటించగా జపాన్‌తో ఎకో టౌన్ ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ ప్రభు త్వం ఒప్పందం చేసుకుంది.

ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జపాన్ కిటాక్యూషు మేయర్ కజుహిసా టక్యూచీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం సిఎం రేవంత్ ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు హైదరాబాద్‌కు వచ్చిన మీ ప్రతినిధి బృందానికి స్వాగతమంటూ సిఎం పేర్కొన్నారు. ఏప్రిల్‌లో తాను జపాన్‌ను సందర్శించినప్పుడు అక్కడి అభివృద్ధిని, వారి పని తీరును చూశానని సిఎం తెలిపారు. కిటాక్యూషు నగరం ఎకో-టౌన్ మోడల్ తో చాలా ప్రేరణ పొందానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వారిచ్చిన ప్రేరణతోనే రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్‌లో అలాంటి నమూనాను అభివృద్ధి చేయడం కోసం అనేక జపనీస్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలపై సంతకం చేసిందని సిఎం తెలిపారు.

**తెలంగాణ యువతకు నైపుణ్యం కల్పించడం మా ప్రధాన ప్రాధాన్యత**

తెలంగాణ, కిటాక్యూషు మధ్య సహకార ఒప్పందం పై ఈరోజు సంతకం చేయడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ ఒప్పందం సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సున్నా ఉద్గారాలు, పట్టణ ఆవిష్కరణలలో సహకారానికి పునాది కానుందన్నారు. మూసీనది అభివృద్ధి, పునరుజ్జీవన ప్రాజెక్ట్‌పైన తమ దృష్టి ఉందన్నారు. తెలంగాణ యువతకు నైపుణ్యం కల్పించడం కూడా తమ ప్రధాన ప్రాధాన్యతగా ఆయన తెలిపారు. తమ విద్యార్థులు జపనీస్ భాష నేర్చుకోవాలనుకుంటున్నారని, జపాన్‌లో అవకాశాలను అన్వేషించాలనుకుంటున్నారని, సిఎం రేవంత్ తెలిపారు. మీ సాయంతో, మా విద్యార్థులకు జపనీస్ నేర్పించాలని అనుకుంటున్నామని సిఎం పేర్కొన్నారు. హైదరాబాద్, కిటాక్యూషు మధ్య విమాన కనెక్టివిటీ కోసం ప్రయత్నం చేస్తున్నామని, మీ నగరం చూపిన నాయకత్వాన్ని తాను అభినందిస్తున్నానని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రజాపోరాటానికి స్ఫూర్తిని అందించిన 9 మంది ప్రముఖులకు సిఎం రేవంత్‌రెడ్డి కోటి రూపాయల నగదును అందచేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం వారు చేసిన పోరాట స్ఫూర్తికి గుర్తుగా ఆయన ఈ బహుమతిని అందించారు. గత సంవత్సరంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా తెలంగాణ ప్రజాపోరాటానికి స్ఫూర్తిని అందించిన ప్రముఖులకు ఈ నగదు బహుమతిని అందచేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే గత సంవత్సరం ఇచ్చిన హామీ నేపథ్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వారికి కోటి రూపాయల చెక్కును అందించి వారి సేవలను సిఎం రేవంత్ కొనియాడారు. అయితే వారి తరఫున కొందరు వారి కుటుంబాలు ఈ చెక్కులను అందుకున్నాయి. చెక్కులను అందుకున్న ప్రముఖుల వివరాలు ఇలా ఉన్నాయి.

**ప్రజా యుద్ధ నౌక**

గద్దర్: ప్రజా యుద్ధ నౌక గద్దర్‌గా ప్రసిద్ధి చెందిన ప్రజా పోరాట యోధుడు. అసలు పేరు గుమ్మడి విట్టల్ రావు. కవి, గాయకుడిగా, కమ్యూనిస్ట్ విప్లవకారుడిగా, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడిగా ఆయన ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఆయన రాసి పాడిన 'పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా పోరు తెలంగాణమా' పాట ఉద్యమ బావుటానై నిలిచింది. గద్దర్ 1949లో తెలంగాణలోని మెదక్ జిల్లాలోని తూప్రాన్‌లో జన్మించాడు.

**'ఊరు మనదిరా' పాట 16 భాషల్లో అనువాదం**

గూడ అంజయ్య: జానపద శైలిలో ప్రజా గీతాలను రచించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఊతంగా నిలిచిన గేయ కవి. 1955లో ఆదిలాబాద్ జిల్లా, దండేపల్లి మండలం, లింగాపురం గ్రామంలో ఆయన జన్మించారు. నలభై ఏళ్లు కవిగా, రచయితగా ఎన్నో కథలు, పాటలు రాసిన అంజయ్య రచనల్లో 'ఊరు మనదిరా' అనే పాట 16 భాషల్లో అనువాదమయ్యింది.

**'జయ జయహే తెలంగాణ' గీత రచయిత**

అందెశ్రీ: వరంగల్ జిల్లా, జనగాం వద్ద గల రేబర్తి (మద్దూర్ మండలం) అనే గ్రామంలో ఆయన జన్మించారు. ఈయన అసలు పేరు అందె ఎల్లయ్య. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి ఆయన గౌరవ డాక్టరేట్ పొందారు.తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ గీతాన్ని' రచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయన పాటల ప్రసిద్ధి. తెలంగాణ, ప్రకృతి లాంటి అంశాలపై ఆయన గేయరచన చేశారు.

**'పల్లె కన్నీరు పెడుతోంది'**

గోరటి వెంకన్న: ఆయన ప్రముఖ ప్రజా వాగ్గేయకారుడు. పల్లె ప్రజలు, ప్రకృతి ఆయన పాటలకు మూలాధారాలు. వల్లంకి తాళం పుస్తకానికి 2021లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్నారు. గోరటి వెంకన్న 1963లో నాగర్‌కర్నూల్ జిల్లా, గౌరారం (తెల్కపల్లి)లో ఆయన జన్మించారు. 'జై భోలో జై భోలో అమరవీరులకు జై భోలో' అనే పాట, అలాగే కుబుసం సినిమా కోసం ఆయన రాసిన 'పల్లె కన్నీరు పెడుతోంది' అనే పాట, పూసిన పున్నమి వెన్నెలలోన తెలంగాణ వీణ పాటలు ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టాయి.

**జాతీయ అవార్డు గ్రహీత**

సుద్దాల అశోక్ తేజ: యాదాద్రి భువనగిరి జిల్లా, గుండాల మండలం, సుద్దాల గ్రామంలో ఈయన జన్మించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రముఖుడైన సుద్దాల హన్మంత్ వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న అశోక్ తేజ, సినీ రంగం వైపు దృష్టి మళ్లించారు. సుమారు 2,000లకు పైగా సినిమాల్లో 3,000 పైచిలుకు పాటలు రాశారు. 2003లో వచ్చిన ఠాగూర్ సినిమాలోని 'నేను సైతం' పాటకు 2014లో జాతీయ గీత రచయిత అవార్డును ఆయన గెలుచుకున్నారు.

**పేరుతెచ్చిన 'వానమ్మ వానమ్మా..' పాట**

జయరాజు: ఈయన మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, గుమ్మనూర్‌లో జన్మించారు. జయరాజు చదువంతా ఖమ్మం జిల్లా బయ్యారం మండలం గంధంపల్లిలో సాగింది. మహబూబాబాద్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చేస్తూ మధ్యలోనే ఆపి, కొత్తగూడెంలో ఐటీఐ పూర్తి చేశారు. డిగ్రీ పూర్తి చేయకముందే జయరాజు సింగరేణిలో పిట్టర్‌గా ఉద్యోగంలో చేరారు. జయరాజ్ ప్రకృతి మీద 122 కథలు, గేయాలతో రాసిన 'అవని' పుస్తకం హిందీ, ఇంగ్లీష్, కన్నడ సహా అనేక భాషల్లోకి అనువాదమై విస్తృత ప్రాచుర్యం పొందింది. వారు రాసిన పాటలలో 'వానమ్మ వానమ్మా.. వానమ్మ.. ఒకసారైనా వచ్చిపోవే.. వానమ్మ..' ప్రసిద్ధి చెందినవి.

**ఉద్యమకారుడిగా ప్రత్యేక ముద్ర**

పాశం యాదగిరి: తెలుగు పత్రికా రంగంలో పేరెన్నిక గన్న జర్నలిస్టు, మేధావి, సామాజిక తాత్వికుడు. హైదరాబాద్ గౌలిగూడలో 1952 సంవత్సరం మార్చి 15వ తేదీన ఆయన జన్మించారు. రాజకీయ విశ్లేషకుడిగా, పత్రికాధిపతిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా ప్రత్యేక ముద్ర ఆయనది.

**ఖ్యాతి గడించిన శిల్పి** ఎక్కా యాదగిరిరావు: ఈయన అంతర్జాతీయ ఖ్యాతి గడించిన శిల్పి, చిత్రకారుడు. హైదరాబాద్ పాతబస్తీలోని అలియాబాద్‌లో జన్మిం చారు. తెలంగాణ అమరవీరుల స్మారకస్థూపం శిల్పి, పద్మశ్రీ అవార్డు గ్రహీత. భారతీయ శిల్పకళను పరిశోధించి లోహ 'మిథున' శిల్పాన్ని రూపొందిం చారు. 'మిథున' శిల్పం యాదగిరిరావుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అమితమైన గుర్తింపును తీసుకొచ్చింది.

**కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార విజేత**

నలిమెల భాస్కర్: ఈయన కవి, రచయిత, అనువాదకుడు, బహుభాషావేత్త, వ్యాసకర్త, తెలంగాణ భాషపై పరిశోధన చేసిన భాషా నిపుణుడు. 1956 ఏప్రిల్ 1 న రాజన్న సిరిసిల్ల జిల్లా, యల్లారెడ్డిపేట్ మండలం, నారాయణపూర్ లో జన్మించారు. తెలుగు, కన్నడ, తమిళ, మళయాళ సామెతలపై ఉస్మానియా విశ్వవిద్యాల యంలో ఎంఫిల్ చేశారు. తెలంగాణ పదకోశాన్ని రూపొందించడమే కాకుండా పలు భారతీయ భాషల కథలను తెలుగులోకి అనువదించారు.

# పాలనలో లోపాలను కవులు ఎత్తిచూపాలి

**హైదరాబాద్ :** కవులు, సాహితీవేత్తలు పాలనలో లోపాలను ఎత్తిచూపాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ గడ్డలోనే ధిక్కారం ఉంటుందని.. అదే స్థాయిలో ప్రేమ కూడా ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆబిడ్స్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో సోమవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన యువ కెరటాలు కవి సమ్మేళనంలో ఆమె పాల్గొని మాట్లాడారు. చిన్న పిల్లలు బతుకమ్మ పాటలు నేర్చుకుంటేనే తెలంగాణ సాంస్కృతిక వారసత్వం, వైభవం, విశిష్టత వందల ఏళ్లు నిలిచి ఉంటుందని తెలంగాణ జాగృతి పని చేసిందని గుర్తు చేశారు. యువ కవుల రచనలతో తెలంగాణ సాహిత్యం వందల ఏళ్లు వర్ధిల్లుతుందని యువ కవి సమ్మేళనం అన్ని భాషల్లో నిర్వహించామని పేర్కొన్నారు.

35 ఏళ్లలోపు కవులు ఈ సమ్మేళనంలో పాల్గొని కవితాగానం చేశారని తెలిపారు. కెసిఆర్ దిక్సూచీలా, దారిదీపంలా నిలబడి ఉద్యమ దిశానిర్దేశం చేశారని.. ఆయన సాగించిన పోరాటాలు, వందలాది మంది త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న రోజు ఈ రోజు అని పేర్కొన్నారు. కవులు ఏ పాలకుడి ముందు తలవంచకూడదని.. పాలనలో లోపాలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపాలన్నారు. పాలకుడి స్థానంలో ఎవరున్నా కవులు, సాహితీవేత్తలు ఈ పని చేయాలని సూచించారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా నిజాన్ని నిర్భయంగా చెప్పేవాడే కవి అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సాగించిన పోరాటం, అమరుల త్యాగాలు, ఈ ప్రాంతం ఉమ్మడి రాష్ట్రంలో దగా పడిన వైనాన్ని కవులు, సాహితీవేత్తలు అద్భుతంగా చెప్పారని గుర్తు చేశారు. రేపటి తెలంగాణ అభివృద్ధి, వికాసం కోసం సాహిత్య సృజన కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వనరులను పరిరక్షించుకోవాలన్నా, నీళ్లు.. నిధులు హక్కులు కాపాడుకోవాలన్నా అందుకు కవులు, సాహితీవేత్తల సహకారం అవసరం అన్నారు. ఈ అంశాలపై తెలంగాణ జాగృతి చేపట్టబోయే కార్యక్రమాలకు చేయూతనందించాలని కోరారు.

**బలమూరి కొండలరాయుడు గేయ కావ్యం ఆవిష్కరణ**

రాష్ట్ర ప్రభుత్వం సోమవారం యువ వికాసం కార్యక్రమాన్ని ప్రారంభించాలని తలపెట్టి రద్దు చేసుకుందని ఎంఎల్‌సి కవిత అన్నారు. తెలంగాణతో సంబంధం లేని రాజీవ్ గాంధీతో పేరుతో కాకుండా తెలంగాణ ఉద్యమకారుల పేరుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని తెలంగాణ జాగృతి డిమాండ్ చేసిందని గుర్తు చేశారు. అర్హుల ఎంపికలో లోపాలున్నాయని కార్యక్రమ ప్రారంభాన్ని వాయిదా వేసుకున్న ప్రభుత్వం పథకానికి తెలంగాణ ఉద్యమకారుల పేరు పెట్టేందుకు మాత్రం సిద్ధంగా ఉన్నట్టు కనిపించడం లేదని విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపశిల్పి బివిఆర్ చారి పుట్టిన రోజు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఒకే రోజు కావడం సంతోషకరమని వ్యాఖ్యానించారు. సాహిత్యం, సంస్కృతి వర్ధిల్లిన నేలనే కలకాలం నిలిచి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కంచనపల్లి గోవర్ధన రాజు రచించిన బలమూరి కొండలరాయుడు గేయ కావ్యాన్ని ఎంఎల్‌సి కవిత ఆవిష్కరించారు. ఆయన సాగిస్తున్న సాహిత్య కృషి ప్రశంసించారు. ఈ కావ్యంతో కాంచనపల్లి భిన్న ప్రక్రియలు సృష్టించగలరని తెలంగాణ సాహితీలోకం అర్థం చేసుకుందన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు పురస్కారాన్ని పొందినందుకు ఆయనను అభినందించారు.

**జై తెలంగాణ అనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

సుదీర్ఘ పోరాటం, వందలాది మంది బలిదానాలు, త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో జై తెలంగాణ అని నినదించని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి నూతన కార్యాలయంలో ఆమె జాతీయ జెండా ఎగురవేశారు.

అనంతరం మాట్లాడుతూ, జాగృతి కొత్త కార్యాలయంలో జెండా ఆవిష్కరణ తనకెంతో గర్వకారణమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బలిదానాలు చేసిన అమరవీరుల కుటుంబాలు, వారి తల్లుల త్యాగాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. కెసిఆర్ దృఢ సంకల్పం, దూరదృష్టితోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసుకున్న అమరవీరులకు కనీసం సరైన నివాళులు కూడా అర్పించని ప్రభుత్వం ప్రస్తుతం ఉండటం దురదృష్టకరమన్నారు.

# మాకు తెలంగాణే ఫస్ట్

**హైదరాబాద్ :** 14 ఏళ్ల అలుపెరగని పోరాటంతో సాధించిన తెలంగాణ రాష్ట్రం, ఉద్యమ రథసారథి కెసిఆర్ పాలనలో కేవలం పదేళ్ల వ్యవధిలోనే దేశంలోనే నెంబర్ వన్ స్టేట్‌గా ఎదిగిందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు అన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మోస్ట్ సక్సెస్ ఫుల్ స్టార్టప్ స్టేట్‌గా తెలంగాణ నిలిచిందని, ఇంత అమోఘమైన అభివృద్ధిని సాధించిన రాష్ట్రం దేశంలోనే మరొకటి లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణను అద్భుత అవకాశాల అక్షయపాత్రగా, ఇండియాకే ఎకనామిక్ ఇంజన్‌గా తీర్చిదిద్దిన ఘనత ముమ్మాటికీ కెసిఆర్‌కే దక్కిందని పేర్కొన్నారు.

అమెరికాలోని డల్లాస్‌లో ఉన్న డాక్టర్ పెప్పర్ ఎరీనాలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, బిఆర్‌ఎస్ రజతోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కెటిఆర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జననీ జన్మభూమిశ్చా స్వర్గాదపీ గరీయసీ అంటూ తన ప్రసంగాన్ని మొదలుపెట్టిన కెటిఆర్, కర్మభూమి మీద కార్యదక్షులై వర్ధిల్లండి.. కానీ జన్మభూమి రుణం కూడా తీర్చుకోవాలని ఎన్.ఆర్.ఐలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. సంకల్పం, పట్టుదల, చిత్తశుద్ధి ఉంటే సాధించలేనిది ఏదీ లేదని తెలంగాణ రాష్ట్రం దేశానికి చాటిచెప్పిందని సగర్వంగా ప్రకటించారు. 14 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో, 10 ఏళ్ల తెలంగాణ ఉజ్వల ప్రయాణంలో, అడుగడుగునా కెసిఆర్ వేసిన చారిత్రక ముద్రను అమెరికాలోని అనేక రాష్ట్రాల నుంచి వేలాదిగా తరలివచ్చిన ఎన్.ఆర్.ఐ.ల హర్షధ్వానాల మధ్య కెటిఆర్ వివరించారు.సమైక్యపాలకుల వివక్షతో దశాబ్దాలపాటు పడావుబడ్డ తెలంగాణ దీనస్థితిని, కెసిఆర్ హయాంలో పదేళ్లలోనే సుజల, సుఫల, సస్యశ్యామల తెలంగాణగా ఎదిగిన తీరును కెటిఆర్ అద్భుతంగా ఆవిష్కరించారు. దశాబ్ది ఉత్సవాల నాడు తెలంగాణ గడ్డమీద ఎలాంటి ఉత్సాహం కనిపించిందో ఇవాళ డల్లాస్‌లో కూడా అదే జోష్ కనిపిస్తుందని కెటిఆర్ అన్నారు. ట్రంప్ విధానాలతో ఇబ్బందులు పడుతున్న తెలుగు విద్యార్థులకు బిఆర్‌ఎస్ అండగా ఉంటుందని చెప్పారు. అమెరికాలో లీగల్ సెల్ ఏర్పాటు చేసి తెలుగు విద్యార్థులను అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

**ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ తెచ్చిన నాయకుడు కెసిఆర్**

అభివృద్ధి, ఆత్మ గౌరవం, తెలంగాణ అస్తిత్వ లక్ష్యాల సాధన కోసం 20 సంవత్సరాల క్రితం ఒక స్వప్నం చిగురించిందని, తెలంగాణ ప్రజల పోరాటాలతోనే చరిత్ర సృష్టించబడిందని వ్యాఖ్యానించారు. తెలుగువారికి రెండు రాష్ట్రాలు కాదు, మూడు రాష్ట్రాలు ఉన్నాయని టెక్సాస్‌ను చూస్తే అనిపిస్తోందన్నారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలో 2015లో పెట్టుబడుల కోసం డల్లాస్ నగరానికి వచ్చానని, ఆనాడు ఆత్మవిశ్వాసంతో.. భవిష్యత్తు మీద నమ్మకంతో.. తెలంగాణ తరఫున కెసిఆర్ దూతలుగా తాము చెప్పిన మాటలు, చేసిన వాగ్దానాలు నెరవేర్చడంతో పాటు చెప్పనివి కూడా ఎన్నో చేసి చూపించినందుకు గర్వంగా అనిపిస్తుందని అన్నారు.

దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహాత్ముడి స్ఫూర్తితో, బోధించు సమీకరించు పోరాడు అని చెప్పిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిగా, ఐ హేవ్ ఏ డ్రీమ్ అని గర్జించిన మార్టిన్ లూథర్ కింగ్ స్ఫూర్తిగా చిమ్మచీకట్లలో ఒకే ఒక్కడుగా బయలుదేరి ఉద్యమ బాట నుంచి తప్పుకుంటే రాళ్లతో కొట్టి చంపండి అని పిలుపునిచ్చిన ఒకే ఒక నాయకుడు కెసిఆర్ అని పేర్కొన్నారు. శూన్యం నుంచి సునామి సృష్టించి, తెలంగాణ మిషన్ ఇంపాజిబుల్ అన్న పరిస్థితిని మిషన్ పాజిబుల్ అన్న పరిస్థితికి తెచ్చి ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ తెచ్చిన నాయకుడు కెసిఆర్ అని చెప్పారు. అమెరికా గడ్డపై కూడా ఎన్నారైలు.. మాతృభూమి కోసం జై తెలంగాణ అని నినదించి తమ పోరాట స్ఫూర్తిని ఘనంగా చాటారని అన్నారు. కుట్రలను ఛేదించి, కుతంత్రాలను ఎదిరించి, అవమానాలను అధిగమించి అవరోధాలను కూకటి వేళ్ళతో పెకిలించి ఉద్యమ రథసారథి కెసిఆర్ నాయకత్వంలో జరిగిన ఈ సుదీర్ఘ ప్రయాణం దేశ రాజకీయ చరిత్రలోనే అత్యంత కీలకమైన రాజకీయ అధ్యాయమని తెలిపారు. మళ్లీ మూడేళ్లలో తిరిగి అధికారంలోకి వస్తాం.. తిరిగి కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని కెటిఆర్ ధీమా వ్యక్తం చేశారు. గులాబీ జెండా 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటే రాష్ట్రం 12వ ఏట అడుగు పెట్టిందని చెప్పారు. 2001 ఏప్రిల్ 27 నాడు తెలంగాణ గర్వించే కొండా లక్ష్మణ్ బాపూజీ జలదృశ్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి పురుడు పోసుకుందని, తెలంగాణకు గుండె ధైర్యమైన గులాబీ జెండాకు పాతికేళ్లు నిండాయని తెలిపారు. స్వీయ రాజకీయ అస్తిత్వానికి సిల్వర్ జూబ్లీ జరుగుతుందని అన్నారు.

**ఎన్నారైలను చూసి తెలంగాణ తల్లి గర్విస్తుంది**

ఏ దేశమేగినా.. ఏ పీటమెక్కినా.. పుట్టిన గడ్డ పేరు వినగానే ఎవరికైనా పులకింత కలుగుతుందని కెటిఆర్ వ్యాఖ్యానించారు. డల్లాస్‌లో జై తెలంగాణ అని అందరూ నినదించినప్పుడు గుండెలనిండా మన ఆత్మగౌరవం ఆకాశమే హద్దుగా ఉప్పొంగిందని అన్నారు. మాతృభూమి మీద మమకారంతో ఈ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన ప్రతి ఒక్కరికి వందనం అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు అని పేర్కొన్నారు. పదేళ్లపాటు ప్రభుత్వంలో ఉన్నప్పుడు దాన్ని బరువులా భావించలేదు బాధ్యతలా భావించామని చెప్పారు.విడిపోతే విఫల రాష్ట్రం అవుతుందని హేళన చేసిన చోటనే విజయకేతనం ఎగరవేశామని తెలిపారు. స్వరాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలపడంలో ఏ ఒక్క అవకాశాన్ని కూడా కెసిఆర్ నాయకత్వంలో వదులుకోలేదని పేర్కొన్నారు. మొన్నటి ఎన్నికల్లో ఓట్లల్లో వెనుకబడ్డాం కావచ్చు కానీ తెలంగాణను ప్రేమించడంలో ఎన్నటికీ వెనుకబడమని చెప్పారు.

పొజిషన్‌లో ఉన్నా అపోజిషన్‌లో ఉన్నా కచ్చితంగా తమకు తెలంగాణనే ఫస్ట్.. ఇండియానే ఫస్ట్ అని పునరుద్ఘాటించారు. అమెరికాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఎన్నారైలను చూసి తెలంగాణ తల్లి గర్విస్తుందని చెప్పారు. తెలంగాణ మట్టి వాసనను మోసుకొచ్చి అగ్రరాజ్యంలో వెదజల్లుతు న్న ప్రతిభావంతులు మీరు అంటూ ఎన్‌ఆర్‌ఐలను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. ఎన్నారై అంటే నాన్ రెసిడెంట్ ఇండియన్ కాదు.. నెసెసరీ రెసిడెంట్ ఆఫ్ ఇండియా అని పేర్కొన్నారు. మాజీ ప్రధాని, తెలంగాణ ఠీవి పివి నరసింహారావు భారతదేశ ముఖచిత్రాన్ని మార్చేశారని, ఆయన సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు.

**కెసిఆర్ అంటేనే విశ్వాసానికి చిరునామా**

కెసిఆర్ మాట ఇస్తే నెరవేర్చి తీరుతారన్న అచెంచెల విశ్వాసం తెలంగాణ ప్రజలది అని కెటిఆర్ పేర్కొన్నారు. కెసిఆర్ అంటేనే విశ్వాసానికి చిరునామా అని వ్యాఖ్యానించారు. ఆయన నినాదం ఇస్తే అది సంచలనం.. ఆయన విధానాన్ని ప్రకటిస్తే అదొక విప్లవం అని చెప్పారు. ఉద్యమదారి వదిలేస్తే రాళ్లతో కొట్టండి అని చెప్పినా.. కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని ప్రకటించినా.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఢిల్లీ పోతున్నా తిరిగి తెలంగాణ రాష్ట్రానికి తిరిగి వస్తానని చెప్పినా అది కెసిఆర్ ఆత్మవిశ్వాసానికి, ప్రజల మీద ఆయనకున్న నమ్మకానికి నిదర్శనం అని పేర్కొన్నారు. విప్లవాత్మకమైన ఇరిగేషన్ ప్రాజెక్టులతో కెసిఆర్ తెలంగాణ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చారని అన్నారు.

ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని పేర్కొన్నారు. కాళేశ్వరం అంటే ఒక్క బరాజ్ కాదు కాళేశ్వరం అంటే మూడు బరాజ్‌లు, 19 రిజర్వాయర్లు, 21 పంపు హౌస్‌లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల ప్రవాహ కాలువలు, 141 టిఎంసిల స్టోరేజ్ కెపాసిటీ సమాహారం కాళేశ్వరం అని వ్యాఖ్యానించారు. 371 పిల్లర్లు ఉండే మూడు బరాజుల్లో రెండు పిల్లర్లకు నష్టం జరిగితే మొత్తం ప్రాజెక్టు కూలిపోయింది, వృథా అయిందని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విషప్రచారం ఆపాలని, ఈ జల అక్షయపాత్రను సద్వినియోగం చేసుకోండి అని తెలంగాణ రైతుల తరఫున అడుగుతున్నామన అన్నారు.

నా తెలంగాణ కోటి రతనాల వీణ అని దాశరథి అంటే, నా తెలంగాణ కోటి ఎకరాల మాగాణం అని కెసిఆర్ అన్నారని చెప్పారు. తెలంగాణకు మాత్రమే కాదు భారతదేశానికే హైదరాబాద్ గుండెకాయ లాంటిది. అల్లర్లు, అలజడులు లేకుండా ఒక ప్రశాంత వాతావరణం, అద్భుతమైన శాంతిభద్రతలు ఉండాలని 10 లక్షల సిసి కెమెరాలు పెట్టి హైదరాబాద్ ను లివబుల్ లవబుల్, మోస్ట్ లవబుల్ సేఫ్ సిటీగా తీర్చిదిద్దాం. కేంద్ర ఒక్క మెడికల్ కాలేజీ , ఒక్క నర్సింగ్ కాలేజీ ఇవ్వకున్నా ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజీ నర్సింగ్ కాలేజ్ పెట్టుకున్నామని అన్నారు. 20 లక్షల రూపాయల స్కాలర్‌షిప్‌తో ఎనిమిది వేల మంది పిల్లలను కెసిఆర్ ప్రభుత్వం విదేశాల్లో చదివించిందని తెలిపారు.

**అమెరికా విద్యార్థులకు అండగా ఉంటాం**

అమెరికాలో మన విద్యార్థులకు వస్తున్న ఇబ్బందులను తొలగించడానికి బిఆర్‌ఎస్ ప్రయత్నిస్తుందని కెటిఆర్ చెప్పారు. లీగల్ సెల్ ఏర్పాటు చేసి మన విద్యార్థులకు అండగా నిలబడతామని కెసిఆర్ దూతగా మీకు మాట ఇస్తున్నానని ఎన్‌ఆర్‌ఐలకు భరోసా ఇచ్చారు. విజ్ఞాన ఆధారిత సమాజాలే ప్రపంచంలో అగ్రగాములుగా ఉన్నాయని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ గురించి అంతగా భయపడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మార్పు అనివార్యం..ఆ మార్పుకు మనం అలవాటు పడాలి, అప్పుడే మనం నిలబడగలుగుతాము జయం మనదే.. జై తెలంగాణ అని కెటిఆర్ పేర్కొన్నారు.

# ఒట్టేసి చెబుతున్నా తెలంగాణ అభివృద్ధి నా బాధ్యత: కిషన్ రెడ్డి

దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఉదయం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కిషన్ రెడ్డి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని బీజేపీ అన్ని జిల్లాల్లో ఉత్సాహంగా, ఘనంగా జరుపుకుంటోందన్నారు. తెలంగాణ ప్రజలందరికీ బీజేపీ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమం ప్రపంచ చరిత్రలో అహింసాయుతంగా సాగిన ప్రబలమైన పోరాటంగా గుర్తించదగ్గదని చెప్పారు. తెలంగాణ కోసం 1200 మందికిపైగా యువతులు, విద్యార్థులు ప్రాణత్యాగాలు చేశారని, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఢిల్లీ పార్లమెంట్ వరకు ఆందోళనలు కొనసాగినట్లు గుర్తు చేశారు. అన్ని పార్టీలకన్నా ముందుగా బీజేపీ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నదని, జేఏసీలో చేరిన ఏకైక జాతీయ పార్టీ బీజేపీనేనని పేర్కొన్నారు.

**బంగారు తెలంగాణ రాలేదు.. కెసిఆర్ కుటుంబం మాత్రం బంగారమైంది**

కెసిఆర్ హామీ ఇచ్చిన బంగారు తెలంగాణ సాధించలేదని, ఆయన కుటుంబం మాత్రం బంగారమైందని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలా నడిపారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీపై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. గతంలో సోనియాగాంధీని తెలంగాణ పాలిట దెయ్యం అన్న రేవంత్ రెడ్డి, ఇప్పుడు ముఖ్యమంత్రి పదవి రాగానే ఆమెను దేవతగా పొగడటం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. మిగులు బడ్జెట్‌తో ప్రారంభమైన తెలంగాణ ఈ రోజు రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని, ఇది టీఆర్‌ఎస్, కాంగ్రెస్ పాలనల వల్లే అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# రాజకీయ వ్యాఖ్యలతో దేశ సమగ్రతకు ముప్పు

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్ సోమవారం దేశంలో రాజకీయ విభజనరేఖల పట్ల తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తం చేశారు. భారత్ ఎంపిల అఖిలపక్ష బృందంలో భాగంగా ఆయన తూర్పు ఆసియా దేశాల్లో పర్యటించారు. ఉగ్రవాదం పట్ల భారతదేశపు ఉమ్మడి వైఖరిని చాటడం ఈ బృందం అంతర్లీన లక్షం. ఓ వైపు ఈ అత్యుత్తమ సందేశం వెలువరించే ప్రయత్నాల దశలోనే దేశంలోని కొందరు నేతలు కొ న్ని విషయాలపై ఇష్టం వచ్చిన వ్యాఖ్యలకు దిగుతున్నారు. జాతీయ భద్రత సంబంధిత విషయాలను కూడా ప్రస్తావించడం అనుచితం అని ఈ మాజీ విదేశాంగ మంత్రి వ్యాఖ్యానించారు. ఆయన ఇటీవలే ఆర్టికల్ 370పై చేసిన వ్యాఖ్యలు పార్టీలో ఆయనకు ఇబ్బందికరంగా మారాయి. ఉగ్రవాదంపై పోరుకు దౌత్యం సాగిస్తూ విదేశాలలో ఉన్నప్పుడు దేశంలో చెలరేగుతున్న రాజకీయ వివాదాలతో అసలు లక్షం దెబ్బతింటుందని ఆయన విమర్శించారు. ఇటువంటి వైఖరితో నిజానికి దేశభక్తిని చాటుకునే వారికి గడ్డు పరిస్థితి ఏర్పడుతుందని వ్యాఖ్యానించారు. ఇతర దేశాలకు సరైన రీతిలో దేశం తరఫున ఓ సమగ్ర సందేశం తీసుకుని వెళ్లినప్పుడు అందుకు విరుద్ధంగా ఉండే ఎటువంటి వ్యాఖ్యలకు ఏ పార్టీ నేతలు దిగినా అది జాతీయ ప్రయోజనాలకు విరుద్ధం అవుతుందన్నారు.

# బిఆర్ఎస్ ఒంటరిగానే అధికారంలోకి వస్తుంది: హరీష్ రావు

**హైదరాబాద్ :** అబద్ధాలు చెప్పడంలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి అగ్రగామి అని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. అభివృద్ధిలో మాజీ సిఎం కెసిఆర్ అగ్రగామి అని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ..బిఆర్‌ఎస్ ఒంటరిగానే అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. రేవంత్ రెడ్డి అందాల పోటీలపై రివ్యూ చేశారు తప్ప..రైతుల ధాన్యంపై మాత్రం రివ్యూ చేయలేదని ఎద్దేవా చేశారు. రేవంత్ రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలు..మహిళలకు ఇచ్చినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. కెసిఆర్ ఆనవాళ్లను ఎవరూ చెరిపివేయలేరని పేర్కొన్నారు.

రైతుబంధు, రైతుబీమా ఎగ్గొట్టారని, రుణమాఫీ కొంతే చేశారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెరువు తవ్వారా? అని హరీష్ రావు ప్రశ్నించారు. బిజెపిలో బిఆర్‌ఎస్ కలుస్తుందని కొందరు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బిఆర్‌ఎస్ పార్టీ ఎవరితోనూ పొత్తు పెట్టుకోదని, మాజీ సిఎం కెసిఆర్ మొన్ననే కుండబద్దలు కొట్టి చెప్పారని తెలియజేశారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్‌ఎస్ కు వంద సీట్లు ఖాయం అని హరీష్ రావు స్పష్టం చేశారు.

# ఈశాన్య రాష్ట్రాల్లో వరదల బీభత్సం 34 మంది మృతి

**న్యూఢిల్లీ :** నైరుతిపవనాల ప్రభావంతో ఈశాన్య రాష్ట్రాల్లో గత నాలుగు రోజులుగా ఎడతెరిపిలేని భారీ వర్షాలతో వరదలు, కొండచరియలు విరిగిపడిన సంఘటనల్లో దాదాపు 34 మంది మరణించారు. వేల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. సిక్కిం లోని ఛటేన్‌లో మిలటరీ క్యాంపుపై కొండ చరియలు విరిగిపడటంతో ముగ్గురు భద్రతా సిబ్బంది మృతి చెందగా, ఆరుగురి జాడ గల్లంతయింది. ఆదివారం రాత్రి 7గంటల ప్రాంతంలో భారీగా వర్షాలు కురియడంతో ఈ సంఘటన జరిగిందని రక్షణశాఖ అధికారి ఒకరు సోమవారం ప్రకటించారు. తక్షణ సహాయక చర్యలు చేపట్టామని, ఇంతవరకు మూడు మృతదేహాలను వెలికి తీశామని ఆయన పేర్కొన్నారు.

నలుగురికి స్వల్పగాయాలైనట్టు చెప్పారు. గల్లంతైన ఆరుగురి కోసం గాలిస్తున్నామని పేర్కొన్నారు. సిక్కింలో తీస్తానది ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహిస్తోంది. నార్త్ సిక్కిం లోని తీంగ్, చుంగ్‌తాంగ్‌లో కొండచరియలు విరిగిపడటంతో అనేక రోడ్లు మూసివేశారు. అసోం, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్, త్రిపుర, మిజోరాం, నాగాలాండ్, మేఘాలయాల్లో జూన్ 4 వరకు ఉరుములు, మెరుపులు భారీ వర్షాలు పడవచ్చని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అసోం లోని పలు ప్రధాన నదులు ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహిస్తుండటంతో 20 కి పైగా జిల్లాలో వరద నీటితో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. లఖింపూర్‌లో 41,000 మంది నిర్వాసితులు కాగా, అస్సాంలో మొత్తం 78,000 మంది నిర్వాసితులయ్యారు. మిజోరం, త్రిపుర, మేఘాలయల్లో కొండచరియలకు 8 మంది మృతి చెందారు. మణిపూర్ రాజధాని ఇంఫాల్ వరద నీటిలో మునిగింది. ఇంఫాల్ నదీ పరీవాహక లోతట్టు ప్రాంతాల నుంచి నిర్వాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో వరద నీటికి ఒక కారు కొట్టుకుపోయింది. ఏడుగురు చనిపోయారు.

మరో సంఘటనలో ఇద్దరు వరద నీటిలో మునిగిపోయారు. నైరుతి పవనాలు రావడంతో ప్రపంచం లోనే అత్యధిక వర్షపాతం అరుణాచల్ ప్రదేశ్‌లో నమోదైనట్టు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఫోన్‌లో మాట్లాడారు. ఆయా రాష్ట్రాల్లో వరద పరిస్థితులపై ఆరా తీశారు. కేంద్రం నుంచి సంపూర్ణ సహాయక చర్యలు అందిస్తామని భరోసా కల్పించారు.

ఈరోజు తెలంగాణ ప్రజల ఆయుధం..



## తెలంగాణ ప్రజలందరికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

### శేరిలింగంపల్లి డివిజన్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ గారు



**శేర్లింగంపల్లి ఈరోజు తెలంగాణ. జూన్ 2** శేరిలింగంపల్లి డివిజన్ లోగల కార్పొరేటర్ గారి వార్డ్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్ మరియు ముఖ్య నాయకులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ గారు. అనంతరం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఆవరణలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మెన్ శ్రీ అరేఖపూడి గాంధీ గారి ఆధ్వర్యంలో తదితర కార్పొరేటర్లతో ముఖ్య నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. శేరిలింగంపల్లి డివిజన్ లోని సురభి కాలనీలోని రాగం సుజాత నాగేందర్ యాదవ్ గారి సొంత ఖర్చులతో నిర్మించినటువంటి ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో, ఆరంభ టౌన్షిప్ అసోసియేషన్ వారి ఆహ్వానానికి ఆరంభ టౌన్షిప్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.. రాష్ట్ర సాధనకోసం భావజాలవ్యాప్తి సాగించి తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను సకలజనులకు బోధించి., పోరాటంలో సబ్బండ వర్గాలను సమీకరించి అనేక వ్యూహాలను ఎత్తుగడలను అమలుపరిచి కేంద్రాన్ని కదిలించి, తెలంగాణకు సానుకూలంగా దేశంలోని మెజారిటీ రాజకీయ పార్టీలను ఒప్పించి, తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించిన చారిత్రక సందర్భాలని రాగం నాగేందర్ యాదవ్ గారు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్, శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు మిర్యాల రాఘవరావు, మాజీ కౌన్సిలర్ సోమదాస్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, కొండల్ రెడ్డి, కే రాంచందర్, ప్రొఫెసర్ పసునూరి రవీందర్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, ఎంపీపీఎస్ హెచ్ఎం పాండురంగ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బసవయ్య, పిల్లి యాదగిరి, షఫీ, సుధాకర్ రెడ్డి, రవీందర్, కుటుంబ రావు, మాధవ హిల్స్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరావు, మల్లేష్ యాదవ్, నర్సింహా, ముసలయ్య, రవి, దస్తగిరి, సుగుణరావు, దానయ్య, అజాజ్, రజాక్, అక్బర్, సతీష్, వెంకటేష్, ఖాజా, ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయులు ఆశ్రఫ్, మౌనిక, వనిత, విజయ, మాధవి, పూజిత, మల్లికాంబ, మహేశ్వరి, ఆరంభ టౌన్షిప్ ప్రెసిడెంట్ లక్ష్మయ్య, అడ్వైసర్ కాంచన, ఈసీ మెంబర్లు ప్రసాద్, రాజ్ కుమార్, హైమ, కృష్ణ శ్రీనివాస్, మాధవ్, సరస్వతి, సత్యనారాయణ, శ్రీనివాస్, కుమార స్వామి, మహిళా నాయకురాళ్లు చంద్రకళ, సుజాత, కనకలక్ష్మి, ముంతాజ్ బేగం, లక్ష్మి, కుమారి, జయమ్మ, సుధారాణి, సబియా, తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాల ఫలితమే.. తెలంగాణ అవతరణం.. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**శేర్లింగంపల్లి. ఈరోజు తెలంగాణ. జూన్ 2** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారి ఆధ్వర్యంలో వారి కార్యాలయం వద్ద తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లతో కలిసి యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల ఫలం, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం అవతరించిందని అన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తూ, అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్రాన్ని సుసంపన్నం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారులందరికి నివాళులు అర్పించారు. ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, కాశినాథ్ యాదవ్, జి.ప్రభాకర్, రాజేష్ చంద్ర, పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, శేఖర్ రెడ్డి, జగదీష్, సంగమేష్, అగ్రవాసు, సత్యనారాయణ, ఫారూఖ్, ఖలీమ్, మహేష్, బషీర్, అశోక్, వాలి నాగేశ్వరరావు, రఘు, రవీందర్, రాజుగౌడ్, మీసాల జానయ్య, పుల్లయ్య, సంపత్, రాజ్యలక్ష్మి, అరుణ, సౌందర్య, షేక్ బీబీ, పుట్టం దేవి, వల్లి రమణ, జబీన్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్



**హైదరాబాద్. జూన్ 2 ఈరోజు తెలంగాణ ప్రతినిధి మిమిక్రీ యాకన్న:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన వేడుకలలో పిసిసి మాజీ కార్యదర్శి మరియు ఎల్ బి నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ పాల్గొని మహాత్మ గాంధీ మరియు స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ అమరవీరుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మరియు పలువురు పార్టీ రాష్ట్ర నాయకులను మర్యాద పూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

# సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ అవిర్భావ దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్. ఈరోజు తెలంగాణ. జూన్ 2** తెలంగాణ ప్రజలు తమ అసాధారణ పోరాటాలు, అనేక త్యాగాలతో ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నా 10 ఏళ్ల కాలంలో వారి ఆశలు ఆకాంక్షలు నేరవేరలేదని సిపిఐ జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె.నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షలను నేరవేర్చుతామని హామి ఇచ్చి గద్దేనెక్కిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వాటిని పూర్తి చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వారు సూచించారు. సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూంభవన్‌లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. నారాయణ జాతీయ జెండాను ఎగురవేయగా, సయ్యద్ అజీజ్ పాషా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎంఎల్ఎ పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహా, సిపిఐ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, ఎన్.జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు అంజయ్య నాయక్, కెవిఎల్, ఎం.నర్సింహా, కె.కాంతయ్య, సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జని రత్నాకర్ రావు, నాగభూషణం, రాజమౌళి, సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శులు కపతం యాదగిరి, స్టాలిన్ సిపిఐ నాయకులు వెంకటరెడ్డి, ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు తెలంగాణ అమరవీరులను స్మరిస్తూ పలు గీతాలను ఆలపించారు.

**మాజీ సిఎం కెసిఆర్ నియంత పాలనతో తన కీర్తిని తనే పొగొట్టుకున్నారు : నారాయణ**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియా శీలక పాత్ర పోషించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం ఇవ్వాల్సిందేనని ఒకే మాటపై నిలబడిన ఏకైక జాతీయ పార్టీ సిపిఐ మాత్రమే నారాయణ గుర్తు చేశారు.. మిగిలిన పార్టీలు ఇక్కడో మాటా అక్కడ మాట మాట్లాడయన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన పేటెడ్ రైట్ మాత్రం మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావుకే దక్కుతుందని కాని ఆయన దానిని ఈ 10 ఏళ్ల కాలంలో నిలబెట్టుకోలేక పోయ్యారని తెలిపారు. రాష్ట్ర సాధన తర్వాత తెలంగాణ ప్రజలు ఏ ఉద్దేశంతో అయితే కెసిఆర్‌కు అధికారం అప్పగించారో దానిని పూర్తి చేయడంలో ఆయన పూర్తిగా విఫలం మయ్యారన్నారు. అంతేకాకుండా 10 ఏళ్ల పాటు ఆయన ప్రభుత్వాన్ని, పార్టీని పూర్తిగా అప్రజాస్వామిక పద్దుతుల్లో నియంతృత్వ పాలన కొనసాగించారని నారాయణ పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఫామ్ హౌజ్ కే పరిమితమై ప్రభుత్వాన్ని, పార్టీని నడిపిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ మాత్రమేనన్నారు. దీంతో ఆయన సాధించిన కీర్తిని ఆయనే పొగొట్టుకున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా ఆయన నియంత ధోరణే చివరికి వారి కుటుంబంలో కల్లోలం లేపేందుకు కారణమైందన్నారు. ఇదే క్రమంలో కెసిఆర్‌ను గద్దె దింపి కాంగ్రెస్‌కు ప్రజలు అధికారాన్ని కట్టబెట్టారని, ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి మాజీ సిఎం కెసిఆర్ పాలనను ఓ గుణపాఠంగా తీసుకుని పరిపాలనకొనసాగించాలని సూచించారు. అధికారం చేపట్టే ముందుకు ప్రజలకు ఇచ్చిన హామీలను సిఎం రేవంత్‌రెడ్డి పూర్తి చేయాలని ఇందుకు సిపిఐ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని నారాయణ తెలిపారు.

**రాష్ట్ర సమాగ్రాభివృద్ధి దీశగా ప్రభుత్వం కృషి చేయాలి : అజీజ్ పాషా**

తెలంగాణ రాష్ట్ర సమాగ్రాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మరింత కృషి చేయాలని సయ్యద్ అజీజ్ పాషా సూచించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సిపిఐది అసాధారణ పాత్ర అని, అప్పట్లో రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న డాక్టర్ కె.నారాయణ క్రియా శీలక పాత్ర పోషించారన్నారు. అయితే రాష్ట్ర సాధనలో సిపిఐ పాత్రను ఎవరైనా మరిచేపోతే వారికి విజ్ఞతకే వదలివేద్దామన్నారు. తెలంగాణ అభివృద్ధి పథంలో ఉన్నప్పటికీ మరింత సమగ్రాభివృద్ధి జరగాల్సి ఉందన్నారు. తను కెసిఆర్, రేవంత్‌రెడ్డి పాలనను తను పోల్చడం లేదు కాని సంక్షేమ పథకాలు మరింత వేగవంతంగా అమలు కావాల్సి ఉందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేతో ప్రధాన నరేంద్ర మోదీపై ఒత్తిడి పెరిగి కేంద్ర ప్రభుత్వం సైతం చేపట్టాల్సిన అనివార్య పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ఓ మైలు రాయేనన్నారు. రోజు రోజుకు పట్టణ ప్రాంతం విస్తరిస్తూ గ్రామీణ ప్రాంతం తగ్గుతుందని దీనిపై ప్రభుత్వ దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య కొంత మేర తీరినప్పటికి మరింత పెద్ద ఎత్తున ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరముందని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధికి సంబంధించి మూసీ ప్రక్షాళన మంచి కార్యక్రమామేనని అయితే ప్రభుత్వం రాష్ట్ర సమగ్రాభివృద్ధి దీశగా పని చేయాలన్నారు.

# తెలంగాణ రాష్ట్రం. ఎంతోమంది ప్రాణ బలిదానాలతో వచ్చింది సిపిఐ రామకృష్ణ

### తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు గడిచిన. నీళ్లు నిధులు నియామకాలు. ఉద్యోగాలు ఎవరికి అందినావి?




**శేర్లింగంపల్లి ఇజ్జత్ నగర్. ఈరోజు తెలంగాణ. జూన్ 2** ఈరోజు ఉదయం 9 గంటలకు. తెలంగాణ ఆవిర్భావ 11వ. వేడుకలను సిపిఐ శేర్లింగంపల్లి నియోజకవర్గం కార్యాలయం దగ్గర. సిపిఐ కార్యకర్తలతో కలిసి జాతీయ జెండా ఎగురవేసి మాట్లాడిన సిపిఐ రామకృష్ణ. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న....తెలంగాణ రాష్ట్రం వచ్చిన. పేదవాడు పేదవాడి గానె మిగిలిపోయాడు. ఉద్యోగాల కోసం. నీళ్ల కోసం నిధుల కోసం. ఉండేవానికి ఇల్లు కోసం. భూమికోసం భుక్తి కోసం మరో ఉద్యమానికి ప్రజలు సిద్ధం కావాలన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని. దళితులకు మూడెకరాల భూమిని ఇష్టమని. దళితుని సీఎం చేస్తామని. పూట గడపకున్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం.

ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో. గద్దెనెకి.. ఆరు గ్యారెంటీలను విస్మరించినారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని ప్రభుత్వం. పాలించే నైతిక బాధ్యతను కోల్పోయారు. 6 గ్యారంటీల్ని అమలుకై. ప్రజా ఉద్యమాలు చేపడతామని సిపిఐ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో. సిపిఐ జిల్లా సమితి సభ్యులు కే చందు యాదవ్. తుపాకుల రాములు ఏఐటీయూసీ. ఎం వెంకటేష్ కార్యదర్శి ఇజ్జత్ నగర్. ఎస్ కొండలయ్య డిహెచ్పిఎస్ మండల కార్యదర్శి. బి నారాయణ ఆఫీస్ పెట్ కార్యదర్శి. రఘు. బాలకృష్ణ. వెంకట్. తదితరులు పాల్గొన్నారు

## జిపి నూతన భవనంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### గ్రామపంచాయతీ నూతన భవనంలో సేవలు ప్రారంభం స్పెషల్ ఆఫీసర్ కిన్నెర యాకయ్య



**నర్సింహులపేట. జూన్. 02 ఈరోజు తెలంగాణ నరసింహుల పేట మండల ప్రతినిధి కోమీరే యాకయ్య** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నరసింహులపేట మండలం గోల్ బోడ్కా తండా లో సోమవారం ఘనంగా నిర్వహించారు. గోల్ బోడ్కా తండా గ్రామపంచాయతీ నూతన కార్యాలయం దన్ సింగ్ తండా శివారులో గ్రామ స్పెషల్ ఆఫీసర్ స్థానిక ఎంపీడీవో కిన్నెర యాకయ్య తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి జెండా ఆవిష్కరించారు. అనంతరం నూతన గ్రామపంచాయతీ భవనంలో సేవలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి నుండి నూతన గ్రామపంచాయతీ భవనంలో ప్రజలకు అందుబాటులో పంచాయతీ కార్యదర్శి వుంటూ ప్రభుత్వ సేవలు అందిస్తారని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భాష పంగు వెంకన్న, గోల్ బోడ్కా తండ మాజీ సర్పంచ్ బాదావత్ సరోజా -కిషన్ నాయక్, బాదావత్ వెంకన్న, ఆశా వర్కర్ రసూల్ బి, లూనావత్ సురేష్, కోటేష్, భూక్య వీరన్న తదితరులతోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తపస్సుకు ప్రకృతి పరమైన ఆధారం

పూర్వకాలంలో ఋషులు ఎక్కువకాలం ధ్యానంలోనే గడిపేవారు. అంటే తపస్సు చేస్తుండేవారు. ప్రపంచంతో ఎటువంటి సంబంధం లేకుండా ప్రశాంత వాతావరణంలో కూర్చొని, దేవుడి నామాన్ని స్మరిస్తూ నిరంతర ధ్యానంలోనే వుండేవారు. ఇంతకీ ఈ తపస్సు వల్ల కలిగే లాభం ఏంటి? అని ప్రతిఒక్కరికి సందేహం రాక తప్పదు. ఏదో ఓ మంత్రాన్ని ఉపాసిస్తూ, నిరంతర ధ్యానంలో వుండడమే తపస్సు అనుకోవడం చాలా పొరపాటు. తపస్సు అంటే 'తపన'. ఒక కార్యసాధన కోసం అనుక్షణం తపించడమే 'తపస్సు. అలా తపించడం వల్ల కచ్చితంగా ప్రయోజనం వుంటుంది. ఎందుకంటే.. మనస్సంకల్పానికి ఉన్న శక్తి, బలము ఈ సృష్టిలో ేనికి లేదు. ఇందుకు ఉదాహరణగా.. ఓ ఆయుధాన్ని చాలాకాలం వాడకుండా ఓ మూల పడేస్తే, అది తుప్పుపట్టి పనికిరాకుండా పోతుంది.

కానీ దాన్ని నిరంతరం వాడుతూంటే పదునుదేలి.. దాని పనితనాన్ని చూపిస్తుంది. అలాగే మనస్సు కూడా. అయితే., ఇక్కడ అందరికి మరో సందేహం రావచ్చు. 'మనస్సు నిరంతరం ఏదో ఒక విషయం గురించి ఆలోచిస్తూనే ఉంటుంది కదా! మరి తపస్సు ఎలా అవుతుంది' అని ప్రశ్న మదిలో కచ్చితంగా పుట్టుకొస్తుంది. అప్పుడు ఓ విషయాన్ని గ్రహించాల్సి వుంటుంది. ఆలోచించడం వేరు, ఆరాటపడడం వేరు. ఏదో ఒక విషయం గురించి ఆలోచించడాన్ని.., ఆరాటపడడం అనరు.

చంచలమైన మనస్సును నియంత్రించి, ఒక నిర్దిష్ఠమైన లక్ష్యాన్ని దానికి నిర్దేశించి., ఆ దిశగా మనసును మళ్ళించడానికి పడే ఆరాటాన్నే.. 'తపస్సు' అంటారు. అది మంచి అయితే మంచి ఫలితాన్ని.., చెడు అయితే చెడు ఫలితాన్ని తప్పకుండా ఇస్తుంది. అందుచేతనే తపస్సు చేసే సాధకుడు మంచినే ఆశించి., విశ్వశాంతిని కాంక్షిస్తూ తపస్సు చేయాలి. అదే నిజమైన తపస్సు. ఇందుకు ప్రకృతి పరమైన ఆధారం కూడా వుంది. అదే.. సృష్టిలో అందమైన కీటకం 'సీతాకోకచిలుక'.

సాధారణంగా ఒక ప్రాణి నుంచి అదే విధమైన ప్రాణి పుడుతుంది. కానీ.. సీతాకోకచిలుక పెట్టే గ్రుడ్ల నుంచి సీతాకోకచిలుకలు రాకపోగా గొంగళిపురుగులు వస్తాయి. అవి చూడడానికి చాలా అసహ్యంగా ఉంటాయి. ఆ దశలో అది రాళ్ళలో, రప్పల్లో, తిరుగుతూ... ఆకులు తింటూ కాలం గడుపుతుది. కొంత కాలం గడిచాక తన జీవితం మీద రోత కలిగి... ఆహార, విహారాలు త్యజించి, ఎవ్వరికీ కనిపించని ప్రదేశనికి వెళ్లిపోయి., తన చుట్టూ ఓ గూడు నిర్మించుకుని, తపస్సమాధి స్థితిలోకి వెళ్లిపోతుంది. అలా కొంతకాలం గడిచాక, దాని తపస్సు ఫలించాక అది తన గూడు చీల్చుకుని బయటకు వస్తుంది. అప్పుడది గొంగళిపురుగులా కాకుండా అందమైన సీతాకోకచిలుకలా వస్తుంది.

# నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం తెలంగాణ రాష్ట్రం

**ఎందరో అమరవీరుల త్యాగాల తోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు.లిఅమరవీరుల త్యాగాలు మరువలేనివి.**

**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ గారు**




**శేర్లింగంపల్లి. ఈరోజు తెలంగాణ. జూన్ 2** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీ హేమంత్ భోర్కడే గారు,శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు మరియు జి.హెచ్.ఎం.సి అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి గారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ శు భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎంతోమంది అమరుల త్యాగాల ఫలితంగానే ఈరోజు మన తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది అన్ని అన్నారు. వారి బలిదానాలను మనం ఎన్నటికీ మర్చిపోకూడదు అని ఉద్ఘాటించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరుల సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి, డిఈలు, ఏఈలు, జి.హెచ్.ఎం.సి సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన రాజకీయ పార్టీ సిపిఐ ఒక్కటే




**తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు గడిచిన పేదల బతుకుల్లో చీకట్లే**

**కెసిఆర్ తన స్వార్థ ప్రయోజనాల కోసమే తెలంగాణను వాడుకున్నాడు**

**సనాతన ధర్మాన్ని విమర్శిస్తే పవన్ కళ్యాణ్ జైల్లో నన్ను పెట్టాలంటాడా !**

**పవన్ కళ్యాణ్ వాక్యాలు గురిగింజ తరహాలో ఉన్నాయి**

**- సిపిఐ జాతీయ కార్యదర్శి డా. కె. నారాయణ**

**రాష్ట్రాన్ని కొల్లగొట్టి అప్పుల ఊబిలోకి నెట్టింది కెసిఆర్ ఏ**

**- సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యిద్ అజీజ్ పాషా**

**హిమాయత్ నగర్. ఈరోజు తెలంగాణ. జూన్ 2** నీళ్లు, నిధులు, నియామకాలు డిమాండ్ చేస్తూ ఏర్పడ్డ తెలంగాణ ఉద్యమంలో అనేకమంది ప్రాణ త్యాగాలు చేసారని, సకల జనుల సమ్మెతోపాటు అనేక పోరాటాలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరిగాయని, ఉమ్మడి రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ లు ఆంధ్ర లో సమైక్యాంధ్ర కోసం పోరాటాలు చేశాయని, ఒక్క సిపిఐ పార్టీ మాత్రం ఆంధ్ర, తెలంగాణాలో 23 జిల్లాలలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటాలు చేసిందని సిపిఐ జాతీయ కార్యదర్శి డా. కె. నారాయణ అన్నారు. హైదరాబాద్, సరూర్ నగర్, ఎస్ఆర్ గార్డెన్స్ లో సోమవారం భారత సాంస్కృతిక సహకార, స్నేహ సంఘం (ఇస్కఫ్) ఆధ్వర్యంలో 11 వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి డా. కె. నారాయణ, సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యిద్ అజీజ్ పాషా లు ముఖ్యఅథితులుగా పాల్గొన్నారు. ఈ బహిరంగ సభకు భారత సాంస్కృతిక సహకార, స్నేహ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. గోపాల్ అధ్యక్షత వహించగా ఇస్కఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. ప్రభాకర్ రావు, ప్రముఖ సంఘ సేవకులు ఏం. బిక్షపతి గౌడ్, మురళి, సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు ఫైమీద, యువజన నాయకులూ ఏండి. మహబూబ్, ప్రముఖ న్యాయవాదులు కె. శ్రీనివాస్, కె. విజయలక్ష్మి, ఇస్కఫ్ నేతలు రజిత, చందు, శ్వేతా, స్వాతి, రఫియా తదితరులు వేదికపై ఆసీనులైనారు. ఈ సందర్భంగా డా. కె. నారాయణ మాట్లాడుతూ ఆంధ్రావాడిగా ఉండి తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసి ఆంధ్రకు ద్రోహం చేస్తావా అని తిరుపతిలో నా దిష్టి బొమ్మను కూడా దగ్ధం చేసారని, నన్ను తగలపెట్టిన సిపిఐ ఒకే మాటమీద ఉంటుందని చెప్పానని అయన గుర్తు చేసారు. తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ వెంట కలసి నడిచిన సిపిఐ ను, కోదండరాం ను తెలంగాణ రాష్ట్ర ఏర్పడగానే వారిని పక్కన పెట్టిన అయన తన స్వార్థం కోసం తెలంగాణకు బద్దవ్యతరేకులైన 12 మందికి మంత్రి పదవులు కట్టబెట్టారన్నారు. తమిళనాడు లో అప్పటి ముఖ్యమంత్రి కరుణానిధి సైతం తనకు ఆరోగ్యం బాగాలేకపోయిన సచివాలయానికి వీల్ చైర్ లో వచ్చి పరిపాలన కొనసాగించారని, కానీ అన్ని బాగుండి ఫామ్ హౌస్ లో పండుకొని పరిపాలన కొనసాగించిన గర్విష్టి కెసిఆర్ అని నారాయణ దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్ళు గడిచిన పేదల బతుకుల్లో చీకట్లే ఉన్నాయని, వీటిని కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించాలని సూచించారు. లేకపోతే ప్రజల తిరుగుబాటు తప్పదని, ఆ పరిస్థితి వస్తే ఆ ప్రజాఉద్యమానికి సిపిఐ సంపూర్ణ సహకారాలు అందిస్తుందని తెలిపారు. సనాతన ధర్మాన్ని విమర్శించే వారిని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జైల్లో పెట్టాలంటున్నాడని, సనాతన ధర్మాన్ని సమర్ధించే పవన్ కళ్యాణ్ ను కూడా జైల్లో పెట్టాలని డిమాండ్ చేసారు. పవన్ కళ్యాణ్ వాక్యాలు గురిగింజ కింద ఉన్న నలుపు ఎరగని తరహాలో ఎద్దేవా చేశారు. ముందు పవన్ కళ్యాణ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంపై శ్రద్ధ పెట్టాలని డా. కె. నారాయణ హితవు పలికారు. సయ్యిద్ అజీజ్ పాషా మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో సాగిన తెలంగాణ ఉద్యమం, రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత వీటిని ఆసరాగా తీసుకొని కెసిఆర్ ధనిక రాష్ట్రాన్ని కొల్లగొట్టి అప్పుల ఊబిలోకి నెట్టివేసాడని విమర్శించారు. దింతో కెసిఆర్ ను తగిన బుద్ధి చెప్పి ప్రజలు కాంగ్రెస్ అధికారాన్ని అప్పగించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం అప్పుల్లో ఉందంటూ ఇచ్చిన హామీలని దాటవేయాలని చూస్తుందని. ఇది సరికాదని తెలిపారు. ఇచ్చిన సంక్షేమ హామీలను అమలు చేయడంతోపాటు, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి చెర్యలు తీసుకోవాలని సూచించారు. ఆపరేషన్ సిందూర ను భారత సాయుధ దళాలు విజయవంతంగా నిర్వహించడం గర్వాంగా ఉందన్నారు. ఆ సమయంలో దేశంలోని అన్ని వర్గాలు, మతాల ప్రజలు ఏకతాటిపై నిలబడడంతో సైన్యానికి కొండంత బలనిచ్చిందన్నారు. ఇప్పుడు మళ్ళి హిందూ ముస్లిం అని దేశ ప్రజలను విడదీయడం దురదృష్టకరం అని సయ్యిద్ అజీజ్ పాషా పేర్కొన్నారు.

# జిపి నూతన భవనంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గ్రామపంచాయతీ నూతన భవనంలో సేవలు ప్రారంభం స్పెషల్ ఆఫీసర్ కిన్నెర యాకయ్య**




**నర్సింహులపేట. జూన్. 02 ఈరోజు తెలంగాణ నరసింహుల పేట మండల ప్రతినిధి కోమీరే యాకయ్య** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నరసింహులపేట మండలం గోల్ బోడ్కా తండా లో సోమవారం ఘనంగా నిర్వహించారు. గోల్ బోడ్కా తండా గ్రామపంచాయతీ నూతన కార్యాలయం దన్ సింగ్ తండా శివారులో గ్రామ స్పెషల్ ఆఫీసర్ స్థానిక ఎంపీడీవో కిన్నెర యాకయ్య తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి జెండా ఆవిష్కరించారు. అనంతరం నూతన గ్రామపంచాయతీ భవనంలో సేవలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి నుండి నూతన గ్రామపంచాయతీ భవనంలో ప్రజలకు అందుబాటులో పంచాయతీ కార్యదర్శి వుంటూ ప్రభుత్వ సేవలు అందిస్తారని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భాష పంగు వెంకన్న, గోల్ బోడ్కా తండ మాజీ సర్పంచ్ బాదావత్ సరోజా -కిషన్ నాయక్, బాదావత్ వెంకన్న, ఆశా వర్కర్ రసూల్ బి, లూనావత్ సురేష్, కోటేష్, భూక్య వీరన్న తదితరులతోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రావి నారాయణరెడ్డి కాలనీబి2 సిపిఐ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**అబ్దుల్లాపూర్ మెట్ : జూన్ 2 ఈరోజు తెలంగాణ ప్రతినిధి మిమిక్రీ యాకన్న:** అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని రావి నారాయణరెడ్డి కాలనీ-2 సిపిఐ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎందరో ప్రాణ త్యాగాల ఫలమే ఈ తెలంగాణ రాష్ట్రమని వారి తాగాలని మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, అజ్మీరా హరి సింగ్ నాయక్, వేణుగోపాల చారి, కాటి అరుణ, వట్టి నవనీత,పుల్లయ్య, ధూపం నిరంజన్, ఆవుల యాదగిరి,పొన్నాల యాదగిరి, దేవమ్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకులు విఫలం ప్రాజెక్టుల పేరుతో ఆస్థులను కూడబెట్టిన బడా నేతల ఆస్తులను జాతీయం చేయాలి

**వి ఎస్. బోస్, సీపీఐరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**




**ఉప్పల్ ఈరోజు తెలంగాణ జూన్ 2** తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకులు విఫలమయ్యారని, ప్రాజెక్టుల పేరుతో ఆస్థులను కూడబెట్టిన బడా నేతల ఆస్తులను జాతీయం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వివిఎస్. బోస్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవం సందర్భంగా సీపీఐ ఉప్పల్ మండల సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని సీపీఐ కార్యాలయం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను బోస్ ఎగురవేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వివిఎస్. బోస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 12సంవత్సరాలు అయిందని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమం ఎన్నో పోరాటాలు, ఎంతో మంది త్యాగాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. ఉద్యోగులు, విద్యార్థులు,యువజనులు ఇలా యావత్ తెలంగాణ ఈ పోరాటంలో కదం కలిపిందన్నారు. మిలియన్ మార్చ్, సకల జనుల బంద్, ఉద్యోగుల సమ్మెలు ఈ పోరాటాన్ని ఉధృతం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని అందించాయన్నారు. కానీ, ఏ ఆకాంక్షలతో అయితే స్వరాష్ట్రం ఏర్పడిందో, ఆ ఫలాలను తెలంగాణ ప్రజలకు అందించకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం గద్దెనెక్కి అధికార దుర్వినియోగంకు పాల్పడి లక్షల కోట్ల ప్రజల సొమ్మును కేసీఆర్ తన జేబులో వేసుకున్నారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో కన్నా అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని వారు ఎద్దేవా చేశారు. ప్రాజెక్టుల పేరుతో కాంట్రాక్టర్ల నుండి కోట్లాది రూపాయలు గత ప్రభుత్వం దోచుకుందని వారు విమర్శించారు. అందుకే గత ప్రభుత్వం చేసిన అన్ని పనులపై విచారణ జరపాలని, అనధికారకంగా కూడబెట్టిన బీఆర్ఎస్ నేతల ఆస్థులను జాతీయం చేయాలని వారు డిమాండ్ చేశారు.తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని బీఆర్ఎస్ నేతలు కోడై కూస్తున్నారని, జాతిపిత అంటే అర్థం తెలంగాణ సమాజాన్ని లూటీ చేయడమా అని వారు ప్రశ్నించారు.అదే విధంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను, అమాయక గిరిజనులను హతమారుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణమే నిలిపివేయాలని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, సీజ్ ఫైర్ ను ప్రకటించాలని సీపీఐ డిమాండ్ చేస్తోందన్నారు.కాశ్మీర్ పహల్గాం లో దేశ పౌరులపై నలుగురు ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల ఘటనలో 27మందికి పైగా మరణించారని, అయితే కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఆ నలుగురు ఉగ్రవాదులను పట్టుకోకుండా చేతకాకుండా ఉన్నారని, కానీ దేశంలోని పౌరులు అమాయక ఆధీవాసీలను హహనం చేయడం అప్రజాస్వామికమన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, కె. ధర్మేంద్ర, జిల్లా సమితి సభ్యులు నారా నర్సింహా, ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్య ప్రసాద్, మండల కార్యవర్గ సభ్యులు లక్ష్మీ నారాయణ, నర్సింహా రావు, సత్యనారాయణ,కృపాకర్, నర్సింగ్ రావు, మిరియాల సాయిలు,రజనీ,శోభ, శ్రీనివాస్, సాయిలు, ప్రతాప్, సుదర్శన్, అక్షర్ రెడ్డి,అజీమ్ పాషా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవం..




**గన్నేరువరం, ఈరోజు తెలంగాణ. జూన్ 2 (ముడికే రమేష్ యాదవ్):** గన్నేరువరం మండల పోలీస్ స్టేషన్లో తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పతాక ఆవిష్కరణ చేసిన గౌరవ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తాండ్ర నరేష్, ఎస్సై రాధా కిషన్, ఏఎస్ఐ లక్ష్మీనారాయణ, హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి ఇతర కానిస్టేబుళ్లు ఈరోజు తెలంగాణ అవతరణ దినోత్సవ జెండాను ఎగరవేసి వేడుకలు జరిపారు.

# 18 ఏండ్ల కల కోసం.. ఆఖరి పోరాటం




మహాభారతంలో పాండవుల వనవాసం 12 ఏండ్లు. రామాయణంలో రాముడి అరణ్యవాసం 14 ఏండ్లు.. కానీ ఆధునిక భారతంలో అదీ క్రికెట్‌ను ఓ మతంగా పరిగణిస్తూ క్రికెటర్లను దైవ సమానులుగా కొలిచే ఆటలో రెండు జట్ల వీరాభిమానులు తమ అభిమాన ఫ్రాంచైజీ ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడాలని 18 ఏండ్లుగా కండ్లు కాయలు కాసేలా నిరీక్షిస్తున్నారు. ఆ కరువును తీర్చడానికా అన్నట్టుగా ఎన్నో సవాళ్లను అధిగమించి ఫైనల్ చేరిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్) నేడు తమ ప్రయాణంలో తుది మెట్టుపై నిలిచాయి. మంగళవారం అహ్మదాబాద్ వేదికగా జరుగబోయే ఫైనల్‌లో ఈ రెండు జట్లూ అమీతుమీ తేల్చుకోనున్నాయి. వీరిలో ఎవరు గెలిచినా ఐపీఎల్‌లో కొత్త చాంపియన్ అవతరించనట్టే!

అహ్మదాబాద్: రెండు నెలలుగా క్రికెట్ ప్రేమికులకు షడ్రుచోపేతమైన విందును అందిస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ సీజన్‌కు శుభం కార్డు పడేందుకు ముహూర్తం ఆసన్నమైంది. ఈ లీగ్ ఆవిర్భావం (2008) నుంచీ బరిలో నిలిచి టైటిల్‌ను ముద్దాడే క్షణం కోసం 18 ఏండ్లుగా వేచి చూస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ తమ కలను నెరవేర్చుకునే ప్రయాణంలో ఆఖరి దశకు చేరుకున్నాయి. సీజన్ ఆసాంతం స్ఫూర్తిదాయక విజయాలతో ఫైనల్ చేరిన ఈ ఇరుజట్ల మధ్య మంగళవారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఐపీఎల్-18 ఫైనల్ జరుగబోతున్నది. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ టైటిల్ నెగ్గని ఈ రెండు జట్లలో ఎవరు గెలిచినా కొత్త చరిత్రే కాబోతున్నది.ట్టు పరంగా బెంగళూరు గానీ, పంజాబ్ గానీ సమఉజ్జీలే. ఈ సీజన్‌కు ముందే కొత్త సారథులను నియమించుకుని తిరుగులేని ఆటతో ముంబై, చెన్నై, కోల్‌కతా వంటి పటిష్ట జట్లకు చుక్కలు చూపించి ప్రత్యర్థులకు చెమటలు పట్టించిన ఈ రెండు జట్లు.. ఈ సీజన్‌లో తలపడనుండటం ఇది నాలుగోసారి. లీగ్ దశలో విజయం తలా ఒకసారి పలుకరించగా గత నెల 29న ముల్లాన్‌పూర్‌లో జరిగిన తొలి క్వాలిఫయర్‌లో మాత్రం బెంగళూరుదే పైచేయి అయింది. అయితే బలమైన బ్యాటింగ్ లైనప్ కలిగిన పంజాబ్.. రెండో క్వాలిఫయర్‌లో ఐదు సార్లు చాంపియన్ ముంబైని ఇంటికి పంపించి ఆర్‌సీబీతో బదులు తీర్చుకునేందుకు సిద్ధమైంది.

బెంగళూరుకు బ్యాటింగ్‌లో కోహ్లీ, సాల్ట్, కెప్టెన్ పటీదార్, జితేశ్ శర్మ, టిమ్ డేవిడ్, లివింగ్‌స్టోన్ వంటి దుర్భేధ్యమైన లైనప్ ఉంది. ఈ సీజన్‌లో కోహ్లీ 14 ఇన్నింగ్స్‌లో 55.82 సగటుతో 614 పరుగులు చేశాడు. సాల్ట్, పటీదార్, జితేశ్ కూడా టచ్‌లోనే ఉన్నారు. బెంగళూరు బౌలింగ్‌కు హాజిల్‌వుడ్ వెన్నెముక కాగా వెటరన్ భువనేశ్వర్, లెఫ్టార్మ్ పేసర్ యశ్ దయాల్ వంటి సీమర్లు, కృనాల్, సుయాశ్ వంటి స్పిన్నర్లు ఆ జట్టు సొంతం. హాజిల్‌వుడ్ 11 మ్యాచ్‌లలో 21 వికెట్లతో ఆర్‌సీబీ విజయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నాడు. ముల్లాన్‌పూర్‌లో పంజాబ్ ఓటమిని శాసించిన సుయాశ్.. మరోసారి సత్తాచాటాలని ఆర్‌సీబీ ఆశిస్తున్నది.బ్యాటింగ్, బౌలింగ్ విషయంలో పంజాబ్ కూడా తక్కువ తిన్లేదు. అన్‌క్యాప్డ్ అరవీర భయంకరులు ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్‌తో పాటు కెప్టెన్ శ్రేయాస్, స్టోయినిస్, శశాంక్ సింగ్, నెహల్ వధేరతో ఆ జట్టూ పటిష్టంగానే ఉంది. 18వ సీజన్‌లో శ్రేయాస్.. 16 మ్యాచ్‌లలో 603 రన్స్ చేయగా ప్రభ్‌సిమ్రన్ (523), ప్రియాన్ష్ (451) ఆ జట్టుకు అదిరిపోయే ఆరంభాలిస్తున్నారు. కింగ్స్ బౌలింగ్ దళాన్ని అర్ష్‌దీప్ (18 వికెట్లు) నడిపిస్తుండగా జెమీసన్, స్టోయినిస్, విజయ్‌కుమార్ వంటి పేసర్లు, చాహల్, హర్‌ప్రీత్ బ్రర్ వంటి స్పిన్నర్లు మ్యాచ్‌ను ఏ నిమిషంలో అయినా మలుపు తిప్పగల సమర్థులు. ఈ నేపథ్యంలో ఇరు జట్ల మధ్య ఫైనల్ రసవత్తరంగా జరుగనుండటం ఖాయం పిచ్: అహ్మదాబాద్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలం. టాస్ గెలిచిన జట్టు బౌలింగ్‌కు మొగ్గు చూపే అవకాశముంది. గత కొద్ది రోజులుగా ఇక్కడ కురుస్తున్న వర్షాలు ఛేదన చేసే జట్టుకు అనుకూగా మారుతున్నాయి. వర్షం వల్ల మ్యాచ్ సాగకుంటే ఫైనల్‌కు రిజర్వ్ డే ఉంది.

ఐపీఎల్‌లో మూడు ఫ్రాంచైజీలకు సారథిగా ఉండి మూడింటినీ ఫైనల్ చేర్చిన తొలి, ఏకైక కెప్టెన్ శ్రేయాస్. అతడు 2020లో ఢిల్లీని, 2024లో కోల్‌కతాను 2025లో పంజాబ్‌ను ఫైనల్‌కు చేర్చాడు.పంజాబ్‌కు ఇది రెండో ఫైనల్. 2014లో ఆ జట్టు తొలిసారి టైటిల్ పోరుకు అర్హత సాధించినా ఆ సీజన్‌లో కోల్‌కతా చేతిలో ఓడింది.

## హిట్టర్లు ముగించారు

### వన్డేలకు గుడ్‌బై చెప్పిన మ్యాక్స్‌వెల్

### అంతర్జాతీయ క్రికెట్‌కు హెన్రిచ్ క్లాసెన్ రిటైర్మెంట్






మెల్‌బోర్న్: ఇటీవలి కాలంలో తరుచూ గాయాల పాలవుతున్న గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఇకపై వన్డేలలో కొనసాగబోనని ఆ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. వచ్చే ఏడాది భారత్, శ్రీలంకలో జరుగబోయే టీ20 వరల్డ్ కప్‌పై దృష్టిసారించిన మ్యాక్సీ.. వన్డేల నుంచి తప్పుకున్నాడు. సోమవారం అతడు ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. 'ప్రస్తుత పరిస్థితుల్లో 2027 వన్డే ప్రపంచకప్ ఆడతానని నేను అనుకోవట్లేదు. ఈ విషయాన్ని సెలెక్టర్లకు వివరించా. నా స్థానంలో ఇతరులకు అవకాశమిచ్చేందుకు ఇదే సరైన సందర్భమని వాళ్లకు చెప్పా.%రాబోయే వరల్డ్‌కప్‌లో జట్టు కూర్పు ఎంత ముఖ్యమో నాకు తెలుసు. నాలో ఆట మిగిలున్నంత వరకూ ఆడతానని గతంలో చెప్పా. కానీ నా స్వార్థం కోసం కొన్ని సిరీస్‌లు ఆడి ఊరుకోలేను' అని చెప్పాడు. 36 ఏండ్ల మ్యాక్సీ.. 149 వన్డేలలో 33.81 సగటుతో 3,990 పరుగులు చేశాడు. 2023 వన్డే ప్రపంచకప్‌లో అఫ్గానిస్థాన్‌తో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 91/7 స్కోరు వద్ద ఉండగా అతడు ఆడిన ఇన్నింగ్స్‌ను క్రికెట్ ప్రపంచం ఇప్పట్లో మరిచిపోలేదు. ఆ మ్యాచ్‌లో మ్యాక్సీ.. కాళ్లకు తిమ్మిర్లు వచ్చినా 201 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవడమే గాక జట్టును విజయతీరాలకు చేర్చాడు.కేప్‌టౌన్: 33 ఏండ్ల క్లాసెన్ దక్షిణాఫ్రికా తరఫున 4 టెస్టులు, 60 వన్డేలు, 58 టీ20లు ఆడి 2,764 పరుగులు చేశాడు. మార్చిలో ముగిసిన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా న్యూజిలాండ్‌తో జరిగిన సెమీస్ మ్యాచ్ క్లాసెన్‌కు చివరిది. మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చి వీరబాదుడు బాదే క్లాసెన్.. 2023 వన్డే వరల్డ్ కప్, 2024 టీ20 ప్రపంచకప్‌లో ఆ జట్టు విజయాల్లో ముఖ్య భూమిక పోషించాడు. క్లాసెన్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడిస్తూ.. ఇది తన జీవితంలో అత్యంత బాధాకరమైన రోజు అని భావోద్వేగానికి గురయ్యాడు.

## సెప్టెంబర్ 30 నుంచి మహిళల వన్డే ప్రపంచకప్

### టైటిల్ ఫేవరేట్‌గా బరిలో భారత్



దుబాయ్: భారత్ వేదికగా మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీ షెడ్యూల్ సోమవారం ఖరారైంది. సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 2వ తేదీ వరకు మెగాటోర్నీ జరుగనున్నట్లు ఐసీసీ అధికారిక ప్రకటనలో పేర్కొంది. వాస్తవానికి భారత్ వేదికగా ప్రపంచకప్‌లో మొత్తం మ్యాచ్‌లు జరుగాల్సి ఉన్నా..పాకిస్థాన్‌తో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కొలంబోలో పాక్ మ్యాచ్‌లకు ఏర్పాట్లు చేశారు. బెంగళూరు, గువాహటి, ఇండోర్, విశాఖపట్నం, కొలంబో వేదికలుగా వరల్డ్‌కప్ మ్యాచ్‌లు జరుగనున్నాయి. సెప్టెంబర్ 30న బెంగళూరులో భారత్, బంగ్లా పోరుతో ప్రపంచకప్ టోర్నీకి తెరలేవనుంది. తొలి సెమీస్ గువాహటి లేదా కొలంబోలో అక్టోబర్ 29న జరుగునండగా, రెండో సెమీస్‌కు అక్టోబర్ 30న బెంగళూరు ఆతిథ్యమివ్వనుంది. 12 ఏండ్ల తర్వాత ఆతిథ్యమిస్తున్న భారత్ టైటిల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతున్నది.దుబాయ్: ఈనెల 6 నుంచి శ్రీలంకలో జరగాల్సి ఉన్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) ఉమెన్స్ ఎమర్జింగ్ ఆసియా కప్ వాయిదా పడింది. ఈ టోర్నీకి శ్రీలంక ఆతిథ్యమివ్వాల్సి ఉండగా.. ప్రస్తుతం అక్కడ వాతావరణ పరిస్థితులతో పాటు స్థానికంగా చికున్ గున్యా పంజా విసురుతున్నది. ఆటగాళ్ల భద్రత నేపథ్యంలో ఈ టోర్నీని వాయిదా వేయాలని లంక కోరగా అందుకు ఏసీసీ అంగీకరించింది.

## ఎడిటోరియల్

# మళ్లీ కరోనా!

విశ్వమంతా విషపూరితమైన యుద్ధోన్మాద గాలుల నడుమ ఊపిరి సలపనంత ఉద్వేగం వీస్తోంది. మన శ్వాసలో భయం మళ్లీ ఊపిరి పీలుస్తోంది. ఛిద్రమౌతున్న మానవ హక్కులు, ఆకలి కేకలు ఒకవైపు, కుల మతాల వర్ణ వివక్ష, యుద్ధ కాంక్ష ఇంకోవైపు, నిరుద్యోగం, పేదరికం, వాతావరణ కాలుష్యం వంటి అనేక రుగ్మతలు మానవాళిని చుట్టుముట్టి, ఊపిరి సలపనివ్వని విపత్కర పరిస్థితిలో 'మళ్లీ కరోనా' మహమ్మారి కోరలు చాస్తోంది. శతాబ్దాలుగా మానవజాతి మనుగడను ప్రశ్నించి, సవాల్ చేసిన మహమ్మారులు చరిత్ర పుటల్లో ఎన్నో వున్నాయి. సాంకేతికంగా ఎంతో పురోగతి సాధించిన ఈ కాలంలోనూ మానవాళిని వణికించింది కరోనా. ఇది మన సామాజిక, ఆర్థిక వ్యవస్థలను, వైద్య రంగాన్ని సవాల్ చేసిందంటే అతిశయోక్తి కాదు. 'ఒక మనిషిని నాశనం చేయవచ్చు, కానీ ఓడించలేరు' అంటారు 'ది ఓల్డ్ మ్యాన్ అండ్ ది సీ' నవల రచయిత ఎర్నెస్ట్ హెమింగ్వే. కరోనా మళ్లీ వచ్చిందని ఆందోళన పడేకంటే, గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో పాటు, అప్రమత్తత, జాగ్రత్త, పరిశుభ్రత అనే ఆయుధాలతో దీన్ని ఎదుర్కోవాలి.'చెవి పెట్టి విన్నావా ఎప్పుడైనా/ అదుపు తప్పిన మనిషి మనుగడలో/ మార్పు కోసం వచ్చిన కుదుపే కదా కరోనా' అంటాడో కవి. ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్%ßå% మళ్లీ మెల్లగా విజృంభిస్తోంది. దేశవ్యాప్తంగా కరోనా కేసులు వెలుగు చూస్తున్నాయి. రాష్ట్రంలోనూ కరోనా కలకలం మొదలైంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో అత్యధికంగా ఎన్‌బి.1.8.1, ఎల్‌ఎఫ్.7 వేరియంట్లు వున్నట్లు నిపుణులు గుర్తించారు. అయితే, గతంలో మాదిరిగా ఆక్సిజన్ లెవల్స్ పడిపోవడం, ఆయాసం, నీరసించిపోవడం వంటి లక్షణాలు ఇప్పుడు లేవు. 'ఈ వేరియంట్లు అంత ప్రమాదకరమైనవి కావని, అయినప్పటికీ అప్రమత్తంగా వుండాలని' నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, కొత్తగా వచ్చే ఈ కరోనా తీవ్రమైనదో, సాధారణమైనదో ఇప్పుడే చెప్పలేము. గత కోవిడ్ సమయంలో వ్యాక్సిన్‌ల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వున్నాయని ఆస్ట్రాజెనెకాయే ఒప్పుకోవడంతో, కోవిషీల్డ్ వ్యాక్సిన్ వేయించుకున్న వారు కేసులు వేసిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీలు, ప్రభుత్వాలు కుమ్మక్కై%ßå% ప్రజాధనం దోచేశారనే వార్తలూ వచ్చాయి. ఈ క్రమంలో మళ్లీ కరోనా విజృంభిస్తోందన్న వార్తలు ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత రెండు వేవ్‌లలో సాగిన మహోత్పాతం పీడకలగా వెంటాడుతున్న తరుణంలో%ßå% రోగ విస్తృతి, ప్రభావం, నివారణ వంటి విషయంలో ప్రభుత్వాలు ఎలాంటి దాపరికం లేకుండా ప్రజలకు భరోసా యివ్వాలి.'అంధకారాన్ని చూస్తే భయమేస్తుంది, వెలుతురుని చూస్తే ఆశ నిండుతుంది' అంటారో రచయిత. రెండు వేవ్‌ల నుంచి పొందిన గుణపాఠం.. ఒక అనుభవంగా మన ముందు నిలిచే వుంది. మళ్లీ కరోనా వచ్చిందని భయపడేకంటే అప్రమత్తత, సంకల్ప బలంతో మరోసారి కరోనాపై విజయం సాధించడానికి సంసిద్ధులు కావాలి. 'ఘోరమైన కష్టాలు మనల్ని మలుపు తిప్పుతాయి, కానీ వాటిని అధిగమించే మన ధైర్యమే మన నిజమైన బలం' అంటారు 'గాన్ విత్ ది విండ్' నవలా రచయిత్రి మార్గరెట్ మిచెల్. ఒకానొక కాలంలో ప్రాణాంతకమైన వ్యాధిగా పరిగణింపబడి, ఎన్నో ప్రాణాలను బలితీసుకున్న కలరా నిర్మూలన జ్ఞాపకాలను తన మూలాల్లో నిలుపుకొని, సజీవ చిత్రంగా మన ముందు నిలిచిన చార్మినార్ లాగే, రెండు వేవ్‌లలోనూ ప్రాణాలను బలిగొన్న కరోనా జ్ఞాపకాలు, ఈ నేలపై పచ్చబొట్టుగా ముద్రితమైన నెత్తుటి పాదాల గురుతులు ఇంకా పచ్చిగానే వున్నాయి. మట్టి చరిత్ర ఆనవాళ్ల సాక్షిగా, మనిషి ఎన్ని భయోత్పాతాలను అధిగమించలేదూ ఎన్ని ప్రాణాంతక వ్యాధుల గొలుసుకట్టు తెంపలేదు. ఒక వేదన నుంచి, ఒక ఉత్పాతం నుంచి ఉదయించిన వేకువగా వజ్ర సంకల్పంతో మనిషి నిలబడాలి. జీవితంలో ఎదురయ్యే ప్రతి విపత్తు% మనం ఎలా స్పందించామనే దానిపైనే ఆధారపడి వుంటుంది. ప్రగతికి నూతన వారధి నిర్మిస్తూ, అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్న మనిషి కరోనాకు చరమగీతం పాడటంలోనూ అప్రమత్తుడేనని నిరూపించాల్సిన సమయం ఇది.

# పార్లమెంటరీ డిప్లమసీ ప్రాముఖ్యత



పహల్గాం నేపథ్యంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసేందుకు భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిందని%ßå%ప్రపంచానికి చెప్పటానికి మన పార్లమెంటు బృందాలు పలు దేశాలు పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్లమెంటరీ దౌత్యం ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడం ముదావహం.రెండు దేశాల మధ్య వుండే చుట్టరికాన్ని దౌత్య సంబంధం అంటారు. ఇది రెండు ప్రభుత్వాల మధ్య నడిచే వ్యవహారం. ఈ వ్యవహారాన్ని నడపటానికి రాయబారులు, దౌత్య కార్యాలయాలు ఉంటాయి. ఇది ఒక ఎత్తైతే, రెండు దేశాల ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చెయ్యటానికి అనధికార మార్గాలు చాలా ఉంటాయి. ఈ అనధికార మార్గాలు ప్రభుత్వ విధానానికి అనుగుణంగానే వుంటాయి. కానీ వీటి పరిధి విశాలంగా ఉంటుంది. ఈ మార్గాలలో పార్లమెంటరీ దౌత్యం ముఖ్యమైనది. ఒక దేశ పార్లమెంటు నెరిపే దౌత్యంతో మరో దేశం సులభంగా కనెక్ట్ అవుతుంది. ఇది ఇరు ప్రజలకు మధ్య వ్యవహారం. అందుకే పార్లమెంటరీ దౌత్యాన్ని ట్రాక్ 2 డిప్లమసి అంటారు. పార్లమెంటు సభ్యులకుండే సౌలభ్యం దౌత్యవేత్తలకు ఉండదు. దౌత్యవేత్తలు ఒక చట్రంలో పని చేస్తారు.పార్లమెంటరీ బృందాలు ఒప్పందాలు చెయ్యవు. ఒడంబడికలు కుదుర్చుకోవు. అవి చేసేదల్లా ప్రజల మధ్య సుహృద్భావ వాతావరణం కలగచెయ్యటమే. దౌత్యవేత్తలు ఒక మాట అన్నారంటే అది ప్రభుత్వ విధానం అవుతుంది. పార్లమెంటు సభ్యులు చెప్పేది ప్రజల మనోభావన. దానిలో ఒక భావోద్వేగం వుంటుంది. దానిని ప్రభుత్వ విధాన ప్రకటనగా చూడరు.పైగా వారి భాష దౌత్య భాషకు భిన్నంగా వుంటుంది. అందుకే పార్లమెంటు సభ్యుల మాటలు వినేవారు బాగా కనెక్ట్ అవుతారు. పార్లమెంటరీ దౌత్యంలో మరో ముఖ్యమైన విషయం, స్వదేశంలో ప్రభుత్వానికి విపక్షాలకు అభిప్రాయ బేధాలున్నా, విదేశీ గడ్డ మీద అందరూ ఒకే మాట మీద నిలబడతారు. ఇది మన సంప్రదాయం. అందుకే పార్లమెంటు బృందాలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పని చేసినా, వారి మాట పార్టీ విధానంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ విధానానికి అనుగుణంగా ఉంటుంది. ఇది మన పార్లమెంటరీ సంప్రదాయపు ఔన్నత్యం. విదేశాలతో సంబంధాలు పూర్తిగా ప్రభుత్వ పరిధిలోని అంశం. ఆ విషయాన్ని పూర్తిగా అవగాహన చేసుకునే పార్లమెంటు సభ్యులు వారి దౌత్యాన్ని నెరుపుతారు.పార్లమెంటరీ దౌత్యానికి ఫ్లెక్సిబిలిటీ ఉంటుంది. ఎందుకంటే దౌత్య అధికారులకు లేని స్వేచ్ఛ వీరికి ఉంటుంది. అందుకనే కొన్ని సందర్భాలలో ఒక ప్రభుత్వం మరో ప్రభుత్వానికి చెప్పటానికి వెనకాడే విషయాలను పార్లమెంటరీ దౌత్యం ద్వారా సాకారం అవుతుంది. పార్లమెంటు బృందం ఒక దేశ పర్యటనకు బయల్దేరే ముందు ఆ బృందంలో సభ్యులు ఎవరు అనేది ఆయా పార్టీల నేతలు నిర్ణయిస్తారు. ప్రస్తుత సందర్భంలో ఆ సంప్రదాయాన్ని ప్రభుత్వం పాటించలేదు. ఇటువంటి సమయంలో రాజకీయ కోణం లేకపోతే బాగుండేది. దేశ ప్రయోజనం ముఖ్యమైనప్పుడు అన్ని పార్టీలను కలుపుకొని పోవాలి కదా. అలా చేయకపోవటం అనుచితం. దానిమీద వివాదం చెయ్యటానికి ఇది సరైన సమయం కాదు.పార్లమెంటరీ బృందం పర్యటనకు ఒక దేశం వెళ్లే ముందు చాలా కసరత్తు ఉంటుంది. అక్కడ చర్చల్లో ఏ అంశాలు ప్రస్తావనకు వస్తాయి? దానికి మన వారి స్పందన ఎలా వుండాలి? అవతలి వారితో మనం ఏ అంశాలను, ఏ మేరకు కదపాలి? అన్న విషయాల మీద విదేశాంగ శాఖ అధికారులు పార్లమెంటు సభ్యుల బృందానికి బ్రీఫింగ్ ఇస్తారు. సదరు బృందం పర్యటించే దేశానికి మనకు మధ్య వున్న సంబంధాల బలం, బలహీనత లాంటి అంశాలను అధికారులు వివరిస్తారు. ఆ అవగాహనతో పార్లమెంటు సభ్యులు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తారు.ప్రభుత్వ అధినేతలుగానీ, మంత్రులుగానీ, దౌత్య అధికారులుగానీ వ్యవహరించటానికి కొన్ని ప్రోటోకాల్స్ వుంటాయి. పార్లమెంటు సభ్యులు ఈ ప్రోటోకాల్ చట్రంలో వుండరు. వీరికుండే సౌలభ్యం దౌత్యవేత్తలకు ఉండదు. పార్లమెంటు సభ్యులకు అనేక వర్గాలతో మాట్లాడుకునే స్వేచ్ఛ ఉంటుంది. ఆ వర్గాల వారు పార్లమెంటు సభ్యులతో పాటుగా, ఆ దేశ మేధావులు, కవులు, కళాకారులు, విద్యావేత్తలు, మీడియా సంస్థలు, అక్కడ స్థిరపడిన మన దేశపు సంతతి వారు%ßå% వీరందరితో కలివిడిగా మాట్లాడే అవకాశం పార్లమెంటు బృందాలకు ఉంటుంది. అందుకే 'ఆపరేషన్ సిందూర్'ను ప్రపంచానికి చెప్పటానికి, ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కూడగట్టటానికి భారత ప్రభుత్వం పార్లమెంటరీ బందాలను పలు దేశాలకు పంపిస్తోంది.ఈ మధ్యకాలంలో దేశాల ప్రజల మధ్య ద్వైపాక్షిక సత్సంబంధాలు బలోపేతం అవ్వటానికి పార్లమెంటు దౌత్యం ఒక ముఖ్యమైన ఛానల్‌గా ప్రాచుర్యంలోకి వచ్చింది. పార్లమెంటు బృందాలు మరో దేశంలో పార్లమెంటు సభ్యులకు మన దేశం పట్ల సుహృద్భావ వాతావరణం కలిగిస్తాయి. అలాగే ఇతర దేశాల పార్లమెంటు బృందాలు కూడా మన దేశంలో పర్యటించినప్పుడు వారి దేశపు విధానాలకు అవగాహనా కల్పిస్తుంటాయి. ఇది పార్లమెంటరీ వ్యవస్థలో నిరంతరం జరిగే ప్రక్రియ. పార్లమెంటరీ దౌత్యాన్ని బలోపేతం చెయ్యటానికి మన దేశంలో పార్లమెంటరీ మైత్రీ సంఘాలు వున్నాయి. అవి రష్యా, చైనా, జపాన్, దక్షిణ కొరియా, మంగోలియా, వియత్నాం, శ్రీలంక, యూరోపియన్ యూనియన్, లాటిన్ అమెరికా లాంటి ప్రాంతాలతో అనుసంధానమై మైత్రీ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి.మరోవైపు బహు పాక్షిక పార్లమెంటు సంబంధాలు నెరపటానికి కొన్ని అంతర్జాతీయ వేదికలున్నాయి. అందులో ముఖ్యమైనవి కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఎ), మరొకటి ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ (ఐపియు). ఈ వేదికలు నిర్వహించే సమావేశాలు ఒక ఎజెండా ప్రకారం నడుస్తాయి. ఉదాహరణకు పర్యావరణ సమతుల్యం, ఆహార భద్రత, బాలల హక్కుల పరిరక్షణ, లాంటి అంశాలు.ద్వైపాక్షిక సంప్రదింపులు ఒక ఎజెండా చట్రంలో ఇరుక్కొని వుండవు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేపట్టవలసి వచ్చిందీ ప్రపంచానికి చెప్పటానికి మన పార్లమెంటు సభ్యులు సరైన ప్రతినిధులు. ఉగ్రవాద ఘాతుకాలకు మనం బలి అవుతున్నాం కాబట్టి మన పోరాటం మనం చెయ్యాలి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలను ఒప్పించాలి. మన పార్లమెంటు బృందాలు ఉగ్రవాదం మీద మన దేశం వైఖరిని వివరిస్తారు. ఈ వివరణ కేవలం విదేశీ పార్లమెంటులకే కాక అక్కడ ప్రజా జీవితాన్ని ప్రభావితం చేసే పలుకుబడిగల వర్గాల వారికి కూడా వివరిస్తాయి. ఉగ్రవాదం జరిపే నరమేధానికి మన దేశం ఏవిధంగా నష్టపోయింది, ఏవిధంగా ఇప్పటివరకు సహనం వహించిందీ వివరిస్తారు. ఇవి ఇరు దేశాల ప్రజల మధ్య జరిగే సంప్రదింపులు. అవతలి వారు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వటం, సందేహాలను నివృత్తి చెయ్యటం, అమాయక ప్రజలు ఉగ్రవాదానికి ఏవిధంగా బలి అవుతున్నారో వివరించటం ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మనం చేసే పోరాటానికి ప్రపంచ మద్దతు కూడగట్టటానికి గట్టి ప్రయత్నం. 'ఆపరేషన్ సిందూర్' అనే సైనిక చర్య ద్వారా పాకిస్తాన్‌లో వున్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాము. కానీ ఉగ్రవాదం ధ్వంసం కాలేదు. అది ధ్వంసం కావాలంటే ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. అందుకోసం పాకిస్తాన్ మీద ఒత్తిడి తేవాలి. ఉగ్రవాదం ముప్పు ఎప్పుడు, ఎక్కడ కాలు మోపుతుందన్న విషయంలో ప్రపంచమంతా అప్రమత్తంగా ఉండవలసిన ఆవశ్యకతను, బాధను అనుభవించిన జాతిగా మనం వివరించాలి.'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో పాకిస్తాన్ అదేపనిగా అణ్వస్త్రాల ప్రస్తావన తేవటం ఒక విఫలమైన రాజ్యం చేసే బాధ్యతారాహిత్య ప్రేలాపనగా ప్రపంచానికి మనం చూపెట్టాలి. ఉగ్రవాదాన్ని ప్రపంచం ఒకింత ఉదాసీనతతో చూసినా, అణ్వస్త్రాల విషయం అలా కాదు. 1945లో హిరోషిమా, నాగసాకి నగరాల మీద అణుబాంబులు వేసినప్పటి నుంచి నేటి వరకు అణ్వస్త్రాలను యుద్ధంలో ప్రయోగించాలన్న ఆలోచన ఎవరికీ రాలేదు, ఒక్క పాకిస్తాన్‌కి తప్ప. 1945 తరువాత ప్రపంచంలో ఎన్నో యుద్ధాలు జరిగాయి. కానీ ఏనాడూ అణుబాంబుల ప్రస్తావన తెర పైకి రాలేదు. అణ్వాయుధాలు ప్రయోగించితే మానవాళి మొత్తం న్యూక్లియర్ నిర్యాణం ఎదుర్కోవలసి ఉంటుంది. కాబట్టి అస్థిరమైన రాజకీయ వ్యవస్థ చేతిలో అణ్వాయుధాలు ఎంత ప్రమాదమో, అలాంటి ఆయుధాలను నిర్వీర్యం చేయవలసిన అవసరం గురించి ప్రపంచానికి నొక్కి వొక్కాణించాలి. ఈ ప్రక్రియలో మన పార్లమెంటు బృందాలు అనుకున్న ఫలితాలు సాధిస్తాయని ఆశిద్దాం.

# వణికిన ముంబై



ముంబై మహానగరం చిగురుటాకులా వణికిపోయింది. సాధారణం కన్నా రెండు వారాల ముందుగానే ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు 107 ఏళ్ల నాటి రికార్డులను చెరిపివేస్తూ కురిపించిన కుండపోతతో దేశ ఆర్థిక రాజధాని అతలాకుతలమైంది. ఎంతటి మహానగరమైనా వరుణుడు కన్నెర్ర చేస్తే నడిసంద్రంలా మారుతున్న తీరు మన పాలకుల ముందుచూపు లేమికి నిదర్శనంగా నిలిచిపోతోంది. గతంలో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, విజయవాడ%ßå% ఇలా ఎన్నో ఉదాహరణలు ఉండనే ఉన్నాయి. 2021లో ఇదే ముంబై నగరం భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయింది. ఆకస్మికంగా భారీ వర్షాలు కురిస్తే తీసుకోవలసిన జాగ్రత్తలపై నిపుణుల కమిటీలు పలు సిఫార్సులు చేశాయి. కానీ, పాలకులు వాటిని అమలు చేయకుండా బుట్టదాఖలు చేయడం వల్లనే ఇటువంటి నష్టాలు తిరిగి సంభవిస్తున్న పరిస్థితి.

ధారాపాతంగా రాత్రంతా కురిసిన 200 మిల్లీమీటర్లకు మించిన వర్షపాతం ముంబైని ముంచెత్తింది. పొరుగున ఉన్న కొలాబాలో సోమవారం 295 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం 1918 నాటి రికార్డు 279.4 మిల్లీమీటర్లను తిరగరాసింది. దక్షిణ ముంబైలో 13 గంటల్లోనే 252 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కర్ణాటక, కేరళ తదితర రాష్ట్రాల్లోనూ వర్షాలు ప్రభావం చూపాయి. కేరళలో రుతుపవనాలు ప్రవేశించిన పది రోజులకు మహారాష్ట్రకు రావాల్సి ఉండగా 24 గంటల్లోనే ఇక్కడ ప్రతాపం చూపాయి. సాధారణంగా ఏటా జూన్ 11న ముంబైలో రుతుపవనాలు ప్రవేశిస్తాయి. ఈ ఏడాది 16 రోజులు ముందుగానే రావడం గత 75 ఏళ్లలో ఇదే తొలిసారి.

మునిగిన రహదారులు, భూగర్భ మెట్రో లైన్లు, రైల్వే స్టేషన్లతో నగర జీవనం స్తంభించిపోయింది. రోడ్డు, రైలు, విమాన సర్వీసులకూ తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎల్లో అలర్ట్‌ను జారీచేయడం ద్వారా ఈ స్థాయి వర్షాలను అంచనా వేయడంలో భారత వాతావరణ శాఖ విఫలమైనట్టే! గతంలో వయనాడ్‌లో భారీ వర్షాలతో కొండచరియల బీభత్స సమయంలోనూ వాతావరణ శాఖ వైఫల్యం మనమెరిగిందే! ఇంతటి భారీ వర్షపాతానికి సముద్ర ఉష్ణోగ్రతల పెరుగుదల, వాతావరణ మార్పులు ప్రధాన కారణమని ఐఎండి చెబుతోంది. వాతావరణ శాఖ మరింత అధునాతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా నష్టాల తీవ్రతను కొంతమేరకైనా తగ్గించవచ్చు. ప్యారిస్ వాతావరణ ఒప్పందం అమలుకు అమెరికాలాంటి అగ్రరాజ్యాలు చేతులెత్తేయడం, పర్యావరణ పరిరక్షణకు చేసిన తీర్మానాల అమలుకు శ్రద్ధ చూపని ధనిక దేశాల తీరు ప్రకృతి వైపరీత్యాల తీవ్రతను భారీగా పెంచేస్తున్నాయి. మూడో ప్రపంచ దేశాలకు పెనుముప్పుగా మారిపోతున్నాయి.ఏటా అంతక్రితం ఏడాదితో పోలిస్తే భారీ వర్షాలు నమోదవుతూనే ఉన్నాయని కేంద్రప్రభుత్వ ఎర్త్ సైన్స్ విభాగం ఐదేళ్ల క్రితమే అంచనా వేసింది. కుండపోత వర్షాలు కురిసినా చెరువులు, వాగులు, వంకలు లాంటి సహజ సిద్ధమైన ప్రవాహ మార్గం ద్వారా గతంలో వెళ్లిపోయేవి. నగరాలు, పట్టణాల విస్తరణ, అక్రమార్కుల కబ్జాలు, వాటికి పాలకుల ప్రోత్సాహం%ßå% ఇవన్నీ నీటి ప్రవాహానికి ఎక్కడికక్కడ అడ్డంకులుగా వున్నాయి. గత ఏడాది విజయవాడను ముంచెత్తిన వరదలు కూడా ఇలాంటివే. ప్రకృతి వైపరీత్యాల నష్టాల తీవ్రతకు పాలకుల విధాన వైఫల్యమే ప్రధాన కారణం. మౌలిక సదుపాయాల కల్పనపై శ్రద్ధ చూపకపోవడం నగరాలు, పట్టణాలు నీట మునకకు కారణమవుతున్నాయి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజిలు తదితర మౌలిక వసతులు కల్పించి, నీటి ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకునేందుకు ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భుజంభుజం కలపాలి. ప్రకృతికి అనుకూలంగా ఉండే ప్రాజెక్టులను రూపొందించడం, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచడం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం, నూతన నగరాల నిర్మాణంలో, ఉన్న నగరాల విస్తరణలో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం లాంటి చర్యలు అత్యావశ్యకం.